విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 18 అక్టోబరు 2025 8 పేజీలు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

నిలిపివేయండి: వెలంపల్లి

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ వెలంపల్లి డిమాండ్ చేశారు. పశ్చిమ లోని పలు డివిజన్లలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకస్తూ వైసీపీ ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణతో వైద్య విద్యార్థులకు మెడికల్ సీట్లు, పేద ప్రజలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మారుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ పై కూటమి తమ తీరును మార్చుకోవాలని చెప్పారు. కోటి సంతకాల సేకరణలో ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేసి తమ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. విజయవాడ 54వ డివిజన్ వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో పంజా సెంటర్ వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. వెలంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణ చేయడం వల్ల మిగతా 2 లో

దారా గురునాథంకు ముప్పాళ్ల నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరు గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సీపీఐ కార్యదర్శి దారా గురునాథం అనారోగ్య కారణంగా శుక్రవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి తను చేసిన కృషి మరువలేనిదని, గ్రామంలో పింఛన్లు ఇప్పించడం, గ్రామంలో సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేంతవరకు తాను పోరాడే వారిని అన్నారు. అందరితో ఆప్యాయంగా ఉంటూ మంచి వ్యక్తిగా తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నాడని తెలిపారు. అంత్యక్రియలు శనివారం ఉదయం 11 గంటలకు ఆత్మకూరు గ్రామంలోని వారి నివాసం వద్ద నుంచి అంతిమయాత్ర బయలుదేరుతుందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, జాలాది విజయేందర్ రావు, జవ్వాది సాంబశివరావు, కాబోతు ఈశ్వరరావు, గుర్రం కొండ సత్యానందం, చిన్ని సత్యనారాయణ, నందం బ్రహ్మేశ్వరరావు, సాంబశివరావు, ఆకురాతి శ్రీనివాసరావు, నందం చిన్న, జాలాది నవీన్, గోలి కృష్ణ, గజవల్లి వెంకట కృష్ణ, జాలాది చైతన్య, దార మధుసూదన రావు, జాలాది నాగరాజు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గాంధీజీ విగ్రహానికి ఏఐటీయూసీ నాయకుల వినతి

విశాలాంధ్ర-మచిలీపట్నం: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక శివాలయం సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మోదుమూడి రామారావు ఒడుగు చైతన్య కుమార్, ప్రధాన కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి అర్జునరావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, సంగం రెడ్డి కోటి ,మన్నె గోపి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల ముఖచిత్రం మారాలి

గుంటూరు జిల్లా కలెక్టర్
తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ భవనాలలో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాల ముఖచిత్రాలు మారాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వివిధ ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలతో శుక్రవారం సమీక్షించారు. వసతి గృహాల భవనాలు సుందరంగా, ఆహ్లాదకరంగా మారాలని, తద్వారా అందులో ఉంటున్న విద్యార్థుల మానసిక స్థితిలో మార్పు వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పరిసరాల ప్రభావం వారి ఆలోచనలు ఉన్నతంగా మార్చుటకు దోహదం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ భవనాల్లో ఉన్న 20 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 8 బీసీ సంక్షేమ వసతి గృహాలు, 3 గిరిజన సంక్షేమ వసతి గృహాలతో సహా అంగన్‌వాడీ మిగతా 2 లో

ఆర్టీసీ సేవలు మెరుగుపరచండి

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లాలో ఆర్టీసీ సేవలు మెరుగుపరచాలని బస్టాండ్లలో తాగునీరు, టాయిలెట్లు వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉన్న పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులపై మహిళలకు ఉచితం అని స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణీకులతో సౌమ్యంగా ప్రవర్తించేలా కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. సమయపాలనతో బస్సులు నడపాలన్నారు. జిల్లాలోని పలు జెడ్పీ పాఠశాలలు, జూనియర్ కళాశాలకు మారిన టైమింగ్స్ ప్రకారం బస్సులు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అజిత కుమారి, డీఈవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ప్రతిబంధకాలను అధిగమించి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పరిశీలించేందుకు శుక్రవారం కలెక్టర్ గుణదల గంగిరెద్దుల దిబ్బలో గల సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ, విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. తొలిత జిల్లా కలెక్టర్ గంగిరెద్దుల దిబ్బలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. 128 మంది ఇంటర్, పీజీ విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హాజర య్యారు. మెను ప్రకారం పెసర పప్పుపొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ, విద్యార్థులకు అందించే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొంది విద్యనభ్యసించే విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలన్నారు. పేద విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి అధునా తన మౌలిక వసతులు, పౌష్టికాహారాన్ని మిగతా 2 లో

విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి 3లో

పేదలను ఆదుకుంటున్న సీఎంఆర్ఎఫ్: జీవీ 4లో

ప్రసూతి మరణాల నివారణపై దృష్టి సారించాలి: కలెక్టర్ 5లో

మొదటి పేజీ తరువాయి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిలిపివేయండి

పేద వైద్య విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. సొంత వ్యక్తుల లాభాపేక్ష కోసమే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో విద్యకు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గతంలో రాష్ట్రంలో 12 మెడికల్ కళాశాలలు ఉంటే తన హయాంలో కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారన్నారు. కూటమి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిర్వీర్యం చేసిందని, బకాయిలు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేసారన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి మార్చుకునేంతవరకు వైసీపీ తరపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్. హసన్ బాషా(బాషి), బీవీ రమేష్ రాజు, సయ్యద్ అతిక్, పెదడా శ్రీనివాసరావు, బాబు, సల్మా సుల్తానా, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల ముఖచిత్రం మారాలి

కేంద్రాలలో అవసరమగు మౌలిక సదుపాయాలు గుర్తించాలని ఈడబ్ల్యూ డీఈ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి అవసరాన్ని గుర్తించి జాబితా తయారుచేయాలని, తగిన అంచనాలు తయారుచేయాలని అన్నారు.నగరపాలక సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామి రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసున, ఎంఎస్ఐడీసీ తదితర శాఖల అధికారులు హాజరై తమ శాఖల పరిధిలో చేపడుతున్న పనుల వివరాలను తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చిన్నతనంలో తాను కూడా హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసించి ఈ స్థాయికి ఎదిగిన వాడినేనన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాచి చల్లార్చిన నీటిని వినియోగించాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను వాటర్ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి నిర్వహించినపుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహంలో లివింగ్ రూమ్, డైనింగ్ కిచెన్ షెడ్ నిర్వహణకు సరిపోవడం లేదని, సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్ కంపౌండ్ వాల్ పై ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు చేపట్టేలా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సంక్షేమ వసతి గృహ తనిఖీలలో వెనకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ. విజయదుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ.వనజా రమణి, సిబ్బంది ఎం.సమాధానం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

23న చిన్నారులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-తెనాలి : జిల్లా వైద్యశాలలోని డైక్ సెంటర్లో ఈ నెల 23న చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డైక్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మధుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ హాస్పిటల్కు చెందిన పిల్లల వైద్యనిపుణులు చిన్నపిల్లలకు గుండె పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సమస్యల పరిష్కారానికి నవంబర్ 3నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మెలోకి వెళ్తున్నారని, దశల వారి నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నామని, ఇందులో భాగంగా శుక్రవారం నరసరావుపేట రోడ్లో పెట్రోల్ బంకు పక్కన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల చిన్నచూపు చూస్తుందని, గత రెండు సంవత్సరాలుగా మునిసిపాలిటీలో మరణించిన కార్మికుల స్థానంలో వారి పిల్లల్ని గాని, వారి భార్యను గాని నియమించటంలో విఫలం చెందిందని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబీకులకు వెంటనే ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు నియమకాలు జరగాలని, 12 పిఆర్సి ప్రకటించి 30% మధ్యంతర భృతి ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, డైలీ వేజ్ కార్మికులను హౌసోర్సింగ్ రంగంలోకి తీసుకోవాలని హౌస్ కోచింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల పదవి విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులకు కాలనీ నిర్మించి ఇవ్వాలని, బదిలీ కార్మికులను పూర్తి కాలపు కార్మికులుగా కొనసాగించాలని అన్నారు. సమ్మె వరకు వెళ్లకుండా ప్రభుత్వం సహకరించాలని, లేనిపక్షంలో నవంబర్ 3నుండి సమ్మెలోకి వెళ్తామని బూదాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ సీనియర్ నాయకులు సంపెంగల అబ్రహం రాజు, సాయి, కంచర్ల కోటేశ్వరావు, మార్తమ్మ, కొండమ్మ, ఏసు, మరియమ్మ, కొప్పురపు మల్లికార్జున, పిన్నబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ఎజెండాగా పని చేయాలి: మంత్రి

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో తెనాలి అగ్రగామిగా నిలపడమే ఎజెండాగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాల రోడ్డు నిర్మాణం, తెనాలి - గుంటూరు రహదారి విస్తరణ, డ్రైన్ల నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మెరుగైన మౌలిక సౌకర్యాలు

కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. తెనాలి పట్టణంలోని ఆరు పురపాలక ఉన్నత పాఠశాలలకు జోస్ లుక్కాస్ జ్యూయలరీ సహకారంతో రూ.12 లక్షలు విలువైన మౌలిక సామాగ్రిని శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వివిధ భాగాల అధికారులతో కలసి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రతినిధుల నిరసన

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ సాక్షి పత్రిక సంపాదకులు ఆర్. ధను జయ రెడ్డిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా సాక్షి విలేకరులపై కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా పట్టణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి డిప్యూటీ తహశీల్దార్ మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫిరంగిపురం ఎస్సై పి.సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ పెట్టుబడితో రెట్టింపు లాభాలు ఇస్తామంటూ వచ్చే సందేశాలు నమ్మి మోసపోవద్దని ఆయన స్పష్టం చేశారు. ఐటీ విభాగం పోలీసులు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్న విషయం తెలిసిందే. దీపావళి ఆఫర్లు అంటూ పంపించే ఆన్‌లైన్ లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ఎవరైనా ఇలాంటి ఉచ్చులో పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

ఆలయ అభివద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. చైర్మన్గా గుంటూరు మోహన శ్రీనివాస గుప్తా, సభ్యులుగా కలపాల విజయలక్ష్మి, కత్తుల వెంకట రవికిరణ్, తిరుకోవులూరి శ్రీలక్ష్మి, ఎం.సామ్రాజ్యం, ఆదెళ్ళ వాసంతి, కె.మాధవి, సీహెచ్ రాంబాబు, టి.అశోక్ కుమార్, ఏలూరి చెన్నయ్య, అర్చక పూజారి ఏవీఆర్ కృష్ణప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయ బాబు, దేవస్థాన ఈఓ గద్దె అమర్నాథ్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి : మాదినపాడు రోడ్డులోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయుడు, వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు తగరం ఆనంద్ కుమార్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎంఈఓ పినాకపాణి పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

చెంచుపేట బ్రాంచి (03253), తెనాలి, గుంటూరు జిల్లా-522201.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, చెంచుపేట బ్రాంచి, తెనాలి, గుంటూరు జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము ది.11-08-2025 నాటికి **రూ.31,31,458/-** (అక్షరాల ముప్పైఒక్కలక్ష ముప్పైఒక్క వెయ్యి నాలుగువందల యాభైఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు ది.12-08-2025 నుండి చెల్లించవలసిన వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీతలు: 1) శ్రీమతి పామిరెడ్డి మల్లేశ్వరి, భర్త: పి.వి. రమణమూర్తి, 2) శ్రీ పూసర్ల వెంకట రమణ మూర్తి, తండ్రి: బాపన గుప్త, డోర్ నెం.10-1-21, సాయి కృష్ణ నిలయం, మెయిన్ రోడ్, చెంచుపేట, తెనాలి-522201. హోమ్ లోన్ అకౌంట్ నెం:35853470396 వీరిని కోరుతూ ది:11-08-2025 వ తేదీన డిమాండు నోటీసును జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్థిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు ఈ రోజున సింబాలిక్ స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి ది.11-08-2025 నాటికి **రూ.31,31,458/-** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు / తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీతకు/తనఖాదారుకు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

స్థిరాస్థి వివరము

గుంటూరు జిల్లా, తెనాలి, డి నెం.130/1, 131/1, 131/2, 133/3, డోర్ నెం.31-7-5/1ఎ, శివం ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.511, 4వ అంతస్థు, ప్లింత్, కామన్ & కారు పార్కింగ్ ఏరియా 1400 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 5436.73 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్ధిష్టపు భాగము 70 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనము శ్రీమతి పామిరెడ్డి మల్లేశ్వరి, భర్త: పివి రమణ మూర్తి గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.3310/2016, తేది:23-06-2016, తెనాలి జెయస్ఆర్ఓ, గుంటూరు జిల్లా. అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: రావి దివ్యతేజ అమృత కు చెందిన స్థలం & రావి హరిహర నితిన్ ప్రక్కనగల ఈ ఆస్థి యొక్క సొంత ప్రహరీ గోడ, దక్షిణం: బిల్డర్ యొక్క స్థలం, పడమర: రావి రవీంద్రనాద్ యొక్క స్థలం ప్రక్కన గల ఈ ఆస్థి యొక్క సొంత ప్రహరీ గోడ, ఉత్తరం: కోగంటి శంకరరావు యొక్క స్థలం & ఇతరుల ప్రక్కన గల ఈ ఆస్థి యొక్క సొంత ప్రహరీ గోడ. ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర:

తేది : 14-10-2025
ప్రదేశం: తెనాలి

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టులో

O.S. No. 402 / 2023

బిట్వీన్,
మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు తండ్రి కోటయ్య, R/o. ముటుకూరు గ్రామం, దుర్గి(మం)o, పల్నాడు జిల్లా. ....వాది.

మరియు

పాటిబండ్ల శివరామ ప్రసాద్, తండ్రి. రామ్మోహన్ రావు,R/o.నియర్ ఉస్మాన్ క్యాంటీన్, పిడబ్ల్యూడి కాలనీ, మాచర్ల టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా .....ప్రతివాది.

పై నెంబరు దావాలోని ప్రతివాదికి శ్రీ కోర్టు వారు ఎన్ని మార్లు సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ పూర్వకంగా సమన్లు తీసుకోకుండా, కాలయాపనే చేయుచున్నారు. కావున ఈ పేపరు ప్రకటనను సమనుగా భావించి శ్రీ కోర్టు వారి ఎదుట **ది.22-10-2025**న హాజరు అయి, మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల శ్రీ కోర్టువారికి తెలియజేయగలరు. మీరు హాజరుకానిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

వాయిదా ది.22-10-2025.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పేర్ల వెంకటేశ్వర్లు, వాది తరపు న్యాయవాది.
సెల్ నెం. 9440612707, మాచర్ల-522426.

OR 21 RULE 22 AND 54 NOTICE

IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
E.P.No.55/2025 in O.S.No.137/2016

Between:
Bheemineni Giridhar ...D.Hr
And
Gudiseva Nagini. ....J.Dr

To,
Gudiseva Nagini, W/o.Satya Prakash, D/o.Meduri Sitapathi Rao, R/o.Etukuru Guntur Rural Mandal, Guntur Dist.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది.03-11-2025**కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:03-11-2025

కె.వి.ఆర్.హెచ్. ప్రసాద్,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్, రవీంద్ర నగర్, గుంటూరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు, సంజీవయ్యనగర్ 3/5వ లైను, డోర్.నెం.7-6-743, కాపురస్తురాలు ముట్లూరి స్టాలిన్ గారి భార్య జాలా శిరీష గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది.05-10-2025 తేదిన గుంటూరు సిటీ, అరండల్‌పేట 8వ లైనులో జిరాక్స్ కొరకు వెళ్ళినపుడు ఒరిజినల్ దస్తావేజు నెం. 20309/2006 ది.28-12-2006 యస్.ఆర్.ఓ. గుంటూరు పోయినది.ఈ లింకు డాక్యుమెంటు విక్రయ దస్తావేజు 3902/2022కు లింకు డాక్యుమెంటు అయివున్నది. ఎంత వెతికిననూ, విచారించిననూ దొరికియుండలేదు. కావున సదరు పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేయగలరు.

పొన్నం రవీంద్ర బాబు, అడ్వకేటు
జె.కె.సి. కాలేజి రోడ్డు, గుంటూరు. సెల్: 9866304725

విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్య అనేది కేవలం జ్ఞాన సంపాదనకే పరిమితం కాకుండా, విలువల ఆధారంగా నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సీ హానరరీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సీ ఆర్థిక సౌజన్యంతో స్కూల్ ఆఫ్ లా అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'కల్టివేటింగ్ ఎథికల్ బిజినెస్ లీడర్స్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సదస్సును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని 'ఎంబెడింగ్ ది సినర్జిటిక్ విజన్ ఆఫ్ ఎస్‌డీజీఎస్ అండ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఇన్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ అలైన్డ్ విత్ ఎన్ఈపీ 2020' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్నప్పుడు సామాజిక బాధ్యతతో కూడిన నైతిక విలువలే వారికి మార్గదర్శకాలు కావాలని సూచించారు. ఆధునిక మేనేజ్‌మెంట్ విద్యలో భారతీయ విలువలు, సాంప్రదాయ జ్ఞానం, నైతిక దృక్పథం, సుస్థిరతలను సమన్వయ పరచాల్సిన అవసరాన్ని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ ప్రొఫెసర్ ఏ.సూర్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక సంస్థల్లో ఎదురయ్యే నైతిక సమస్యలను ఆచరణాత్మక కోణంలో విశ్లేషించారు. పుదుచ్చేరి యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ స్కూల్‌కు చెందిన ప్రొఫెసర్ యార్లగడ్డ శ్రీనివాసులు భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయాల ప్రాధాన్యతను నైతిక నాయకత్వ అభివృద్ధితో అనుసంధానించి వివరించారు. ఐఐటీ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎంపీ గణేష్ ఆధునిక అభివృద్ధి తత్వాలతో పాటు ప్రాచీన భారతీయ జ్ఞానాన్ని సమన్వయం చేయడం ఎంత అవసరమో వివరించారు. కార్యక్రమానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వందకుపైగా ప్రతినిధులు హాజరై తమ పరిశోధన పత్రాలను సమర్పించగా, అనేక ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో విజ్ఞాన్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరం పేరుతో గత నాలుగు రోజుల నుంచి చేతులు లేని దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష సందర్శించారు. జర్మనీ టెక్నాలజీతో దివ్యాంగులకు కృత్రిమ చేతులను అమర్చే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. దివ్యాంగులకు రోటరీ ఉచితంగా కృత్రిమ చేతులు అమర్చడం ద్వారా వారు జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకొని, మరింత ఆత్మవిశ్వాసంతో జీవన విధానాన్ని మెరుగుపరచుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. రోటరీ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం అడ్డు కాదని సమాజానికి సందేశాన్ని పంపుతూ, అన్ని రంగాల్లో ముందుండి విజయాలను సొంతం చేసుకోవాలన్నారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రగడ రాజశేఖర్, నిరంజన్ గుప్తా, ప్రతినిధులు ఇసునూరి అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాసరావులకు ఆమె అభినందనలు తెలిపారు.

ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

అధ్యక్షునిగా అశోక్ కుమార్, కార్యదర్శిగా అబ్దుల్ కరీం

విశాలాంధ్ర-తుళ్లూరు : ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ అమరావతి యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. స్థానిక తాడికొండ రూరల్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో తాడికొండ, తుళ్లూరు, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాలను కలిపి యూనిట్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారి బి.కృష్ణ కిషోర్, సహాయ ఎన్నికల అధికారి కె.శేషగిరిరావు నామినేషన్లు స్వీకరించారు. మొత్తం 16 పదవులకు 16 మంది మాత్రమే నామినేషన్లు సమర్పించడంతో, వారందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల పరిశీలకునిగా కె.విజయ్ బాబు వ్యవహరించారు. అమరావతి యూనిట్ అధ్యక్షునిగా బి.అశోక్ కుమార్, సహ అధ్యక్షునిగా కె.రవిబాబు, ఉపాధ్యక్షులుగా షేక్ సుభాని, ఏ.లలిత కుమారి, ఈ.చంద్రబాబు, పి.మల్లికార్జునరావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా సిహెచ్.శారదా దేవి ఎన్నికయ్యారు. కార్యదర్శిగా షేక్ అబ్దుల్ కరీం, కార్యనిర్వాహక కార్యదర్శిగా డాక్టర్ డి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా వి.రామాంజనేయులు, డి.అరుణకుమార్, బి.రాంబాబు, పి.అంకమ్మరావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎం.నాగమణి, కోశాధికారిగా ఏ.పూర్ణయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్.ఏసునాధరావు ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు డీడీ నాయక్, ఎస్.వెంకటరెడ్డి, సత్తెనపల్లి యూనిట్ అధ్యక్షులు మణిరావు, అమరావతి యూనిట్ మాజీ అధ్యక్షులు రావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : గ్రామ సర్పంచ్ చిట్ట అంజని, గొల్లపాలెం గ్రామ సర్పంచ్ దాసరి మెల్కియా మాస్టర్ మాట్లాడుతూ మండలంలో రేపూడి గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.స్వర్ణలత దేవి సేవలు ప్రశంసనీయమని అన్నారు. రేపూడి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గ్రామ ప్రజలకు అనేక అభివృద్ధి సేవా కార్యక్రమాలు అందించి అందరి గౌరవాన్ని పొందారని వారు తెలిపారు. సర్పంచ్‌లు, సిబ్బంది కార్యదర్శిని సత్కరించారు. గొల్లపాలెం కార్యదర్శి, రేపూడి గ్రామ సచివాలయ, పంచాయతీ సిబ్బంది గాయత్రి, లక్ష్మీ తిరుపతమ్మ, లలిత, ఫాతిమా, పెరికల రాజు, నాగేశ్వరరావు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని రైతుల వినతి

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని ప్రాంతంలో భూములను ఇచ్చిన వారి సమస్యలను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో పలువురు రైతులు అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజను కలిసి తమ సమస్యలను వివరించారు. రైతులు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ ప్లాట్లకు సంబంధించిన రోడ్డు ప్లాట్లు ఇవ్వడం ఆలస్యమవుతోందని, పూలింగ్‌కు ఇవ్వని భూములకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించడం లేటవుతోందని, పలు టెక్నికల్ ఇబ్బందులు కారణంగా ప్లాట్ల హ్యాండోవర్ ప్రక్రియ నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు వేగవంతం చేస్తామని, సంబంధిత విభాగాలతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఫ్రై డే - డ్రై డే కార్యక్రమంలో భాగంగా దోమలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమం, డ్రైవర్స్ కాలనీ యూపీహెచ్‌సీ పరిధిలో తాడేపల్లి సలాం సెంటర్ ఏరియాలో గృహాలను హెల్త్ అసిస్టెంట్ జయరాజు వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించారు. ప్రతిఒక్కరూ కూడా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులు రాకుండా ఉండుటకు దోమలు మన పరిసరాల్లో వృద్ధి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తొట్లు, వాటర్ డ్రమ్స్, ఇతరత్ర నీటితో ఉన్న పాత్రలను ప్రతివారం తప్పనిసరిగా ఖాళీ చేసి ఒక్క పూట ఆరబెట్టుకొని మాత్రమే నీటిని నింపుకోవాలని కోరారు. దోమల ఆవాసాలైన ఖాళీ కొబ్బరిబొండాలు, టైర్లు, ప్లాస్టిక్ సామాన్లు, కూలర్లు, పాడైపోయిన వస్తువులో వర్షం నీరు ఎప్పటికప్పుడు పారబోసి శుభ్రం చేసుకోవాలని చెప్పారు. దీనితో ప్రతిఒక్కరూ కూడా దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. అనంతరం స్థానిక కళ్ళం వెంకట రెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేశారు. అనంతరం హైస్కూల్‌లో మిడ్‌డే మీల్స్ పరిశీలించారు. ప్రధాన ఉపాధ్యాయులు భీమిరెడ్డి తాతి రెడ్డి, ఏఎన్ఎం శాంతకుమారి పాల్గొన్నారు.

రోడ్లపై వ్యర్థాలు తొలగించకపోతే ఎలా?

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలోని 37వ వార్డులో శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పర్యటించారు. వీధుల్లోని రోడ్లపై ఉన్న వ్యర్థాలు చూసి తొలగించకపోతే ఎలా అంటూ శానిటేషన్ సిబ్బందిని మందలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో అశ్రద్ధ చూపవద్దని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ యేసుబాబు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజేఐపై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : సుప్రీం ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చందోలు విక్టర్ పాల్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నేతలు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చందోలు విక్టర్ పాల్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయిపై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగిన దాడిగా దేశ ప్రజలు భావించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రిజ్వాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అద్దేపల్లి నాగేశ్వరరావు, మహిళ ప్రధాన కార్యదర్శి గుండుమీద నాగేంద్ర మాదిగ, మంగళగిరి మండల అధ్యక్షులు కుమార్ మాదిగ, వద్దేశ్వరం పున్నయ్య, నవీన్, ఇసాక్, కలకోటు రాజేష్, ఎడ్లూరు సాంబయ్య, కుకమళ్ళ రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మృదుమధుర రాగాల శిల్పులు

మోహన్‌దాస్, చలపతిరావు, బి.గోపాలం

విశాలాంధ్ర-తెనాలి : సంగీతం సాహిత్యం శ్రమజీవుల చైతన్యం కోసం కావాలని పండితుల నుండి పామరుల వరకు సాంస్కృతికంగా మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజా సంగీత దర్శకులు తాతినేని చలపతిరావు, సి.మోహన్‌దాస్, బి.గోపాలంలు ప్రజానాట్యమండలి ద్వారా జీవితాంతం కృషి చేశారని వక్తలు నివాళులర్పించారు. అభ్యుదయ కళాసమితి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తెనాలి వారి సంయుక్త ఆధ్వర్యంలో గురు, శుక్రవారాలలో తెనాలి గాంధీనగర్ ఇస్మత్ సమావేశ హాలులో వారి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. సభకు తెనాలి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు ముక్కాల మాణిక్యాలరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ముగ్గురు సంగీత దర్శకులు ప్రజానాట్యమండలిలో చేరి నాటిక, నాటక, బుర్రకథ జానపద కళారూపాలను వాడవాడల బృందాలను తయారు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రదర్శనలిచ్చారన్నారు. అపనింద, మహాభూమి, పరివర్తన, భయం నాటకాలను ప్రదర్శించారన్నారు. ఆనాటకాలకు సంగీతంతో జనరంజక ప్రదర్శనలిచ్చారన్నారు. తెలుగునాట ఒక విప్లవం సృష్టించారని చెప్పారు. కమ్యూనిజ గమ్యానికి వారసులుగా నిలిచారన్నారు. వందలాది సినిమాలకు సంగీత దర్శకత్వం వహించారని చెప్పారు. అది ఒక స్వర్ణయుగం అన్నారు. పార్టీ నిషేధ సమయంలో చెన్నై చేరి సినీరంగ ప్రవేశం చేశారన్నారు. అయినా నిషేధానంతరం కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్నారని వారికి నివాళులర్పించారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నీలాంబ్రం చలపతి రావు గురించి మాట్లాడుతూ పునర్జన్మ, లక్షాధికారి, యువతరం కదిలింది, బంగారు గాజులులాంటి 125 చిత్రాలకు సంగీతం సమకూర్చారన్నారు. సినీరంగంలో జానపద, పాశ్చాత్య సంగీతాలను మేళవించి పాటలకు స్వరకల్పన చేసి నూతన ఒరవడిని ప్రవేశపెట్టిన ప్రతిభాశాలి అన్నారు. సరిగమ రాగాలతో శ్రమజీవుల ఆర్తనాదాలను, కళాప్రియుల హృదయ రాగాలను భావాలకు అనుగుణంగా వీనుల విందుగా పాటలు సమకూర్చారని చెప్పారు. కేరళ, తమిళనాడు, అన్ని రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ప్రచారం కూడా చేశారన్నారు.

సంగీత దర్శకులు బొల్లిముంత కృష్ణ - మోహన్‌దాస్ గురించి వివరిస్తూ ప్రజానాట్యమండలిలో చేరి తన జీవితాంతం నాట్యమండలి, కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. సినీరంగంలో నిరుపేదలు, పరివర్తన, పల్లెటూరు తదితర చిత్రాలకు సంగీత దర్శకునిగా పనిచేశారన్నారు. విజయ స్టూడియోస్ సంగీత విభాగంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. సంగీత దర్శకుడు బి.గోపాలం కమ్యూనిస్టు పార్టీలో చేరి అలనాటి శాసన సభ్యులు వేములపల్లి శ్రీకృష్ణ చేత చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా పాట రాయించి స్వరకల్పన చేసి వేలాది సభల్లో గానం చేశారన్నారు. ఏలనాటి వెలలేని మాగాణిరా పాటను కూడా గానం చేశారన్నారు. వెంపటి చినసత్యం, వహిదారహమాన్, హేమామాలిని, రాజసులోచన బృందాలకు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలకు సంగీత సారధ్యం వహించారన్నారు. సభలో సాహితీవేత్తలు భీమనేని వరప్రసాద్, విజయసారధి, మౌనిక, అనూరాధలు సంగీత దర్శకుల సమావేశమును వివరించారు.

అలరించిన సినీగేయాలు - ఈ సందర్భంగా మోహన్‌దాస్, చలపతిరావు, బి.గోపాలం సంగీత దర్శకత్వం వహించిన సినిమా పాటలను సిహెచ్.అనూరాధ, మౌనిక, నీలాంబ్రం, మాణిక్యాలరావు, విజయసారధులు మృదుమధురంగా గానం చేశారు.

శర్మ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక నరసరావుపేట రోడ్డు లోని ఎన్ఎస్పి జడ్పీ హైస్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీలలో శర్మ స్కూల్ విద్యార్థులు డివిజనల్ స్థాయికి ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్, డైరెక్టర్ శర్మ తెలిపారు. వారు మాట్లాడుతూ అండర్ 14 కబడ్డీలో లక్ష్మీ, నిత్య, చెర్రీ మరియు బాలుర విభాగంలో శేషు,రాజు, అండర్-14 చెస్ విభాగం లో ముబీద్,భవ్య ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులకు క్రీడలలో శిక్షణ ఇస్తున్న పీడీ వంశీని అభినందించారు. ఈ అభినందన సభలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను, పీడీని అభినదించారు.

బాణాసంచా అనుమతులను పరిశీలించాలి

విశాలాంధ్ర-గురజాల : దీపావళి పర్వదినంను పురస్కరించుకొని ఆర్డీఓ వి.మురళీకృష్ణ అధ్యక్షతన సమీక్షా సమావేశం గురజాలలో శుక్రవారం జరిగింది. ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చర్చ జరిగిన అంశాలను జారీ చేశారు. నివాసాలు, షాపుల మధ్య దీపావళి మందులు అమ్మడం పూర్తిగా నిషేధం. విక్రయదారులకు అనుమతులు అవసరం. అలానే పోలీస్ శాఖ విక్రయదారుల వద్ద అనుమతులు పరిశీలించాలి. రాత్రి 10 గంటల తర్వాత బాణాసంచా పేల్చడం నిషేధం. పిల్లలను పేలుడు పదార్థాలకు దూరంగా ఉంచాలి. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి తహశీల్దార్లు, పోలీస్ శాఖ, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాన్‌డేవిడ్ సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: డాక్టర్ ఎస్ జాన్‌డేవిడ్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఫార్‌కార్నర్స్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్, జాన్‌డేవిడ్ కుమారుడు డాక్టర్ జెస్సీ ఎస్ బర్నబాస్ కొనియాడారు. ఏఎంజీ, ఫార్‌కార్నర్స్, వేద స్వచ్ఛంధ సంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్ జాన్‌డేవిడ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న జాన్‌డేవిడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏఎంజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బర్నబాస్ మాట్లాడుతూ పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి చెరువు ఏర్పాటుకు జాన్‌డేవిడ్ చేసిన కృషిని పట్టణ ప్రజలు ఎప్పటికీ మరవరన్నారు. వివిధ స్వచ్ఛంధ సంస్థలను ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అదే విధంగా కుష్టువ్యాధి గ్రస్తులకు, హెచ్ఐవీ బాధితులకు, జీవిత ఖైదీల పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసిన మహనీయుడని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జాన్ సుల్తక్షణ్, బోర్డు సభ్యులు సాంబయ్య, మోజెస్, పాస్టర్లు పీటర్, ప్రసన్న పాల్గొన్నారు.

KITS AKSHAR
INSTITUTE OF TECHNOLOGY
(AUTONOMOUS)
(Formerly Guntur Engineering College)
Approved by AICTE
Affiliated to JNTUK
EAPCET Code: KITG
NH-16, Opp. Katuri Medical College, Yanamadala, Guntur - 522 019
M: 99517 13366, 99089 78444, 98669 53399, 90300 89039
Admission for B-Category Seats
Applications are invited from eligible candidates for 30% of Category-B Seats for admissions to UG Courses for the Academic Year 2025-26.

B.Tech.	CSE	CSE (AIML)	CSE (DS)	ECE	IT
30% of B-Category Seats	108	72	18	36	18

Application forms can be collected from the College Office on all working days or can apply through College website www.kitsakshar.ac.in. The last date for submission of filled in Application Form along with copies of relevant certificates at the College Office is on or before 23-10-2025 (Thursday) before 5.00pm. Selection of candidates will be as per APSCHE Guidelines.
Sd/- PRINCIPAL

KITS AUTONOMOUS
KKR & KSR
Institute of Technology and Sciences
Approved by AICTE | Permanently Affiliated to JNTUK
Accredited with "A" Grade by NAAC | Accredited by NBA
Vinjanampadu (V), Vatticherukuru (M), Guntur - 17.
Ph: 99517 13366, 99089 78444, 94419 15837, 94907 75885
Admission for B-Category Seats
Applications are invited from eligible candidates for 30% of Category-B Seats for admissions to UG Courses for the Academic Year 2025-26.

B.Tech.	CSE	CSE (DS)	CSE (AIML)	ECE	EEE	IT
30% of B-Category Seats	144	54	108	54	18	36

Application forms can be collected from the College Office on all working days or can apply through College website www.kitsguntur.ac.in. The last date for submission of filled in Application Form along with copies of relevant certificates at the College Office is on or before 23-10-2025 (Thursday) before 5.00pm. Selection of candidates will be as per APSCHE Guidelines.
Sd/- PRINCIPAL

పేదలను ఆదుకుంటున్న సీఎంఆర్ఎఫ్: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ఇప్పటి వరకు నియోజకవ ర్గంలో 1147 మందికి 7 కోట్ల 90 లక్షల 52 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో చెక్కులు పంపిణీ జరిగింది. వైసిపి హాయంలో నామమాత్రంగానే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చారని, అయితే ఆనాడు ఆరోగ్యశ్రీ పథకం సక్రమంగా అమలు చేయకుండా ఆస్పత్రులకు బిల్లులు ఇవ్వని కారణంగా ఆ పథకం నిర్వీర్యమైందన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద 400 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. కాగా శుక్రవారం నియోజకవర్గంలోని 62 మందికి రూ.40 లక్షల 63 వేల చెక్కులు పంపిణీ చేశారు. గత వైసిపి ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని లూటీ చేసిన కారణంగా, నేడు అ భారం మొత్తం ప్రభుత్వంపై ప్రజలపై పడిందన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా సూపర్ సిక్స్ పథకం సూపర్ హిట్ అయిందని జీవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీవి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దస్తగిరి షకీలా, ఐడిసి. పెమ్మసాని నాగేశ్వర రావు, యార్డ్ చైర్మన్లు మురళి కృష్ణ యాదవ్, గోవింద నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, నర్రా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కళాకారుడి మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : 75 తాళ్లూరు గ్రామానికి చెందిన ఎన్నో సత్యనారాయణ రెడ్డి(70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలుపగా జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి ఖైరా పట్నం రామకృష్ణ, నియోజకవర్గ ప్రజానాట్యమండలి కార్యదర్శి మానగోటి శ్రీనివాసరావు నారాయణరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నారాయణరెడ్డి రైతు కుటుంబంలో జన్మించి కళల పట్ల ఆసక్తితో మహిళా పాత్రలు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి నాటకంలో సిద్దయ్య లక్ష్మీ, తిరుపతమ్మ నాటకంలో నారదుడుగా, చంద్రమ్మగా, క్రైస్తవ నాటకం రక్తబలి నాటకంలో మేరీ పాత్రలు పోషించేవారని అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పేద విద్యార్థులు, కళాకారుల కోసం అనేక సమస్యలపై నిరంతరం శ్రమించి వారి అభివృద్ధికి దోహదపడే వారన్నారు. పేద విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు చేపట్టే విషయంలో ముందంజలో ఉండేవారని అన్నారు. అనేక నాటకాల్లో అవార్డులు, రివార్డులు సాధించిన నారాయణరెడ్డి మృతి ప్రజానాట్యమండలికి, కళారంగానికి తీరని లోటని అన్నారు. వైసీపీ రాష్ట్ర నాయకులు ఈదా సాంబిరెడ్డి, ప్రగతి విద్యాసంస్థల అచ్చయ్య, వజ్రాల వెంకటరెడ్డి, అంజిబాబు, సిహెచ్ భద్ర రెడ్డి, గుంటూరు రాజు, ఉదయ్ శేఖర్, శ్రీనివాసరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, బలుసుపాడు మునలయ్య, సిగ్గం వెంకటేశ్వరరావు తదితరులు నారాయణరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బాణాసంచా దుకాణాల్లో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బాణాసంచా దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘనకు గురి అవుతున్నాయన్న సమాచారంతో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో నరసరావుపేట ఆర్డీవో మధులత ఆధ్వర్యంలో పోలీసు,రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలసి శుక్రవారం తనిఖీ చేశారు. ఓ దుకాణంలో అధికంగా కొనుగోలుదారులు ఉండటం చూసి దుకాణయజ మానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుకోని ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. దుకాణంలో ఉన్న విక్రయదారులను బయటకు పంపించి వేశారు. బాణాసంచా ఎన్నీ కేజీలకు అనుమతి పొందారు.? దుకాణంలో ఉన్న నిల్వలు పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. నిబంధనల మేరకు అగ్నిప్రమాదాలు పరికరాలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ జాతీయ రహదారి బొప్పూడి పరిధిలో చిలకలూరిపేటలో మొత్తం 24 దుకాణాలు ఉన్నాయని, పండుగను అందరూ చాలా జాగ్రత్తతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరుకుంటున్నానని, ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-వినుకొండ: ప్రజ లకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్య మని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనే యులు అన్నారు. వినియోజకవర్గ ప్రజల కోసం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్‌కు హాజరై వారి సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవీ పేర్కొన్నారు. వినుకొండ పట్టణంతో పాటు గ్రామాల్లో సిసి రోడ్లు, విద్యుత్తు డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన ఆయన అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

ఆంజనేయులుకు టీడీపీ నివాళి

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని సంతగుడిపాడు గ్రామానికి చెందిన టీడీపీ మండల నాయకులు, టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మంజుల ఆంజనేయులు(53) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా ఆయన పార్థీవదేహాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు కుమారుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతదేహంపై టీడీపీ జెండా కప్పి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ మండలంలో, గ్రామంలో టీడీపీ అభివృద్ధికి, విస్తరణకు ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన మృతి టీడీపీకి తీరని లోటని పేర్కొన్నారు. అదేవిధంగా పలువురు టీడీపీ, సీపీఐ నాయకులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లెల నాగిరెడ్డి, కార్యదర్శి గాడిపర్తి సురేష్, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, టీడీపీ నియోజకవర్గ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, టీడీపీ మండల నాయకులు పులుకూరి జగ్గయ్య, వడ్డమూడి శివరామయ్య, పోతిరెడ్డి అంజిరెడ్డి, సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, మండల నాయకులు పిడెం హుస్సేన్, రైతు సంఘం మండల నాయకులు దారుకమల్లి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రత ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-దుర్గి : ప్రతి గ్రామం పచ్చదనం, పరిశుభ్రంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీఓ సుగుణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం థీమ్ 5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమంపై వీఓఏ, డ్వాక్రా మహిళలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుగుణ మాట్లాడుతూ మన గ్రామాలను మనమే శుభ్రపర్చుకోవాలన్నారు. పరిశుభ్రత పాటించటం వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని, ప్రజలందరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని సూచించారు. గ్రీన్ అంబాసిడర్లకు తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించాలన్నారు. గ్రామాలను స్వేచ్ఛ గ్రామాలుగా చేయుటకు అవలంభించవలసిన విధానాలను డిప్యూటీ ఎంపీడీఓ రాజు తెలియజేశారు. హరిత రాయబారులు ప్రతిరోజు ఇంటింటికి వెళ్ళి శుక్రవారం వరకు తడి చెత్తను, శనివారం ఒక్కరోజు పొడిచెత్త సేకరించాలని ఏవో శివప్రసాద్ అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌లో భాగంగా వీఓఏలు, డ్వాక్రా మహిళల బాధ్యత గురించి ట్రైనర్ శేషగిరి తెలియజేశారు. గ్రామాల్లో చెత్త సేకరణ వల్ల కృత్రిమ ఎరువుల నివారణ, సేంద్రీయ ఎరువులు తయారు చేయవచ్చని తద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం పెరుగుతుందన్నారు. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ప్రసూతి మరణాల నివారణకు
వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్ డీకే. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం మధ్యాహ్నం వైద్యాధికారుల తో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ సమావేశం నిర్వహించారు. జిల్లాకు సంబంధించిన రెండు ప్రసూతి మరణాల కేసులను విచారించి, వారి మృతికి గల కారణాలను, వారికి చికిత్స చేసిన వైద్యులను, ఘటనా వివరాలను బాధితుల బంధువులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వ మరణాలను నివారించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని, ముఖ్యంగా హై రిస్క్ ప్రెగ్నెంట్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి పరిధిలోని గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై పర్యవేక్షించాలని, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నప్పటికీ వారికి అవసరమైన వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడుతున్నదీ లేనిదీ ఆరా తీయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషకాహారం, ప్రత్యేక జీవనశైలిపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డా. వెంకట్రావు, డిసిహెచ్ఎస్ డా. శేషు, ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రేమ్‌చంద్, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసరావు, ఇతర వైద్యులు, ఐసిడిఎస్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును వెంటనే పునర్ధరించాలి

-పసుపులేటి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి వెంటనే పున ప్రారంభించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విజయవాడ శాఖ గౌరవ సలహాదారుడు పుసుపులేటి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. పెండింగ్ లో వున్న క్లెయిమ్స్ ను వెంటనే ఇవ్వాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో కలరా హాస్పిటల్ సెంటర్ లో శుక్రవారం 3 వ రోజు సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని భవననిర్మాణ కార్మికుల పరిస్థితి అగమ్యగొచరంగా మారింది. పనుల లేక చాలిచాలని వేతనాలతో కార్మికులు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు గురవుతున్నారని తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి చీర్ల రామస్వామి మాట్లాడుతూ సంతకాలు సేకరించిన పిదప వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని కలిసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. యూనియన్ సహాయ కార్యదర్శి ప్రభుదాసు మాట్లాడుతూ ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బెవర శ్రీనివాసరావు,. రమణ, జగ్గుపిల్లి శ్రీనివాసరావు, పొట్నూరి సన్యాసిరావు, కోలా అప్పారావు, కందుల పౌలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-విస్సన్నపేట : అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ నిర్వహించిన పోటీల్లో మండలంలోని నరసాపురం సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ కనబరి చారు. ఈ పోటీల్లో వ్యాసరచన అంశంలో జరిపిన పోటీల్లో పాఠశాలకు చెందిన కె.అమృత తృతీయస్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంబిడి. శ్యామల తెలిపారు. విజేతలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశా అభినందించి, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బా రావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ మండల నూతన అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

విశాలాంధ్ర-కృత్తివెన్ను: టీడీపీ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా నాగిడి చెన్నకేశవ రావును, మండల ప్రధాన కార్యదర్శిగా యాదిరెడ్డి కొండను నియమించినట్లు తెలిసింది. మండలంలోని మత్స్యకార సామాజిక వర్గం నుంచి అధ్యక్షుడిని, కాపు సామాజిక నుండి కార్యదర్శిని నియమించారు. పార్టీ పదవుల్లో తమను నియమించి నందుకు శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్‌కు వారు ధన్యవాదాలు తెలియజేశారు. మరింత అంకుటిత దీక్షతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

వైద్య కళాశాలల మనుగడను రక్షించుకుందాం

- వైసీపీ నాయకులు ఉప్పాల రాము

విశాలాంధ్ర-బంటుమిల్లి: ఆంధ్రరాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వైద్యకళాశాలల మనుగడను కాపాడుకోవలసిన బాధ్యత రాష్ట్రప్రజల భుజస్కంధాలపై ఉందని వైసీపీ పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉప్పాల రాము పిలుపునిచ్చారు. కార్యక్రమం మండల పరిధిలోని నాగన్న చెరువు, మల్లంపూడి, చోరంపూడి ములపర్రు, ఆముదాలపల్లి, రామవరపుమోడీ గ్రామాల్లో శుక్రవారం వైసీపీ మండలపార్టీ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు సారథ్యంలో నిర్వహించారు. వైసీపీ పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉప్పాలరాము (రమేష్) పాల్గొని గ్రామాలలో ప్రజలకు వాస్తవాలను వివరించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉప్పాల రాము ప్రజలనుద్దేశించి మాట్లడుతూ నిరుపేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను అందించి గ్రామీణ ప్రాంతాలలో వైద్య రంగాన్ని బలోపేతంచేసి కార్పొరేట్ తరహా వైద్యాన్ని పేదప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించాలనే దృఢసంకల్పంతో మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను అందించకూడదనే దుర్బుద్ధితో వైద్యకళాశాల లను ప్రవేటీకరణ చేస్తామంటూ నిర్ణయాలు తీసు కోవడం దారుణమన్నారు. అలాగే ఈ 6 గ్రామా లలో గ్రామ కమిటీలను వేయడం జరిగింద న్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన పెంచుకోవాలి

- అవగాహన సదస్సుకు హాజరైన వైద్యులు,ల్యాబ్ టెక్నీషియన్స్

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్) : గుండె ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడు కోవడానికి జీవ రక్షణ సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని అటువంటి పరిస్థితుల్లో అవగాహన ఉంటే ప్రాణాలను కాపాడవచ్చని ఐఎంఏ విజయవాడ అధ్యక్షులు డాక్టర్ బి. హనుమయ్య తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ఐఎంఏలో ఆయన ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యరంగంలో ప్రతి ఒక్కరు సీపీఆర్ విధానం నేర్చు కోవడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడగలరు ప్రతి ఒక్క వైద్యుడు దీనిపై అవగాహన కలిగి ఉండాలని దీని వల్ల ప్రాణాలను కాపాడగలరన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో సీపీఆర్ పై మరింత అవగాహన పెరుగుతుందనీ ప్రాణాపాయ స్థితిలో ఎవరైనా ఉన్నప్పుడు తక్షణం సాయం చేయగల సామర్థ్యం ప్రజల్లో ఏర్పడు తుందని తద్వారా గుండెకు సంబంధించిన ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సమరం,విజయవాడ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఎస్.డి.ఎస్.ఎస్ మూర్తి, కార్యదర్శి పిఎం శర్మ సహాయ కార్యదర్శి వి.గోకుల్, వైద్యులు విజయ శేఖర్, కేశవరావు బాబు, పి. శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్స్, నర్సులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

వాహన మిత్రతో మిగిలేది లేదు

- పోలీసుల చలానా జరిమానాలు తట్టుకోలేక ఆటో డ్రైవర్
- తాను దేనికైనా సిద్ధం అంటున్న ఆటో డ్రైవర్ పల్లపు మురళి

విశాలాంధ్ర-తిరువూరు: ఆటో చలానా వేధింపులపై పల్లపు మురళి (ఆటో డ్రైవర్) శుక్రవారం బస్టాండ్ అవుట్ గేట్ ఆటో స్టాండ్ వద్ద తన ఆవేదన వ్యక్తం చేశారు.ఏఐటియు సి ఆటో ఓనర్, డ్రైవర్ యూనియన్ తరఫున పోరాటానికి సిద్ధమంటున్న ఆటో వర్కర్. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు వాహన మిత్రులకు 15 వేల రూపాయలు చొప్పున పడాల్సి ఉండగా వాటిని దక్కించు కునే క్రమంలో ఆటో ఇన్సూరెన్స్, పొల్యూషన్,బ్యాచ్ నెంబర్, డ్రైవింగ్ లైసెన్స్, అంటూ ప్రతి ఒక్క రుజువులను పథకం దరఖాస్తులు పొందుపరచి ఉండగా.గత సంవత్స ర కాలం నుండి జరుగుతున్న పరిణామాల లో తెలుసుకో లేక పోయిన ఆటో ఓనర్స్,డ్రైవర్లు ఎందుకంటే ప్రభుత్వం నుంచి వచ్చే పదిహేను వేల రూపాయల పథకం అర్హులు కావాలంటే ఎటువంటి చలానాలు ఉండకూడదని దరఖాస్తు లో తెలియజేయడం జరిగింది. సరే ఇది ఇలా ఉంది అనుకొని చలానా కట్టడానికి వెళితే తమకే తెలియ కుండా పోలీస్ వారు విధించిన చలానాలు తమకు వచ్చే దానికన్నా ఎక్కువ చలానాలను కనిపిస్తున్నాయని మాకు ప్రభుత్వం వేసే పదిహేను వేల రూపాయలు తిరిగి మళ్ళీ వారి జేబులోకే వెళు తున్నాయని ఇంకా ఎందుకు మాకు ఈ పథకం ద్వారా ఉపయోగ అంటూ ఆటో ఓనర్స్, డ్రైవర్లు వాపోయారు. స్థానిక ఆటో డ్రైవర్ పల్లపు మురళి తనకు తెలియకుండానే గత అక్టోబర్ నుండి 17 - వేల రూపాయల చలానా విధిస్తున్న పోలీసుల వేధింపుల పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఆటో యజమానులు,డ్రైవర్లు ఉండగా వాహన మిత్ర పథకం ద్వారా ఈ రోజు లభించాల్సిన 15,000 రూపాయలు తనకు దక్కలేదని పల్లపు మురళి వెల్లడించారు.అనుచిత చలానా విధింపుల కారణంగా తన రోజువారీ జీవనోపాధి దెబ్బతింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.నాకు తెలియకుండానే వేల రూపాయల చలానా రాస్తున్నారు, పోలీసు వారు విధించే అనవసర చలానాలతో మా జీవనో పాధి మరలా కోలుకోలేని పరిస్థితికి వెళ్ళిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో చలానా రద్దు చేసి,తనకు రావాల్సిన 15,000 రూపాయలు తిరిగి చెల్లించాలని మురళి డిమాండ్ చేశారు.లేకుంటే తాను ఏదైనా చేసుకోవడానికి సిద్ధమని హెచ్చరించారు.స్థానిక పోలీసు లు ఈ విషయం లో న్యాయమైన చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఆటో డ్రైవర్ సమస్యలపై అధికా రులు దృష్టి సారించాలని సామాజిక కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆట వస్తువులపై జీఎస్టీ తగ్గింపు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్లో కూచిపూడి సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఆట వస్తువులపై అమలులోకి వచ్చిన సరళీకృత పన్ను విధానంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆట వస్తువులకు గతంలో 12% స్లాబ్ ఉండగా దానిని రద్దు చేసి ప్రస్తుతం 5% స్లాబ్ అమలు లోకి రావటంతో ఆట వస్తువులు పేద మధ్యతరగతి విద్యార్థులకు సైతం అందుబాటులోకి వచ్చాయని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఈ విధానంతో సామాన్యులకు ఉపశ మనం కలిగించడంతో పాటు వ్యాపారప్రక్రియలు శులభతర మైయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అమ్మిరెడ్డి, అనుపల్లవి భువనేశ్వరి, సైన్స్ టీచర్ జె కవిత, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ ఏ అరుణ, మహిళా పోలీస్ కే యామిని, విద్యార్థులతో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ సమావేశపు మందిరంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించి పలువురు ఉద్యోగుల నుండా స్వయంగా అర్జీలు స్వీకరి ంచారు. ఉద్యోగులు విన్నవించిన పలు సమస్యలను ఓపికగా ఆలకించి పరిష్కారంపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఎంప్లాయిస్ గ్రీవెన్స్ లో మొత్తం 5 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు పంపి స్తున్నామని, వాటిని సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ ప్రారంభించారు. తిరువూరు మండలం మునకుల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ జేసీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర (ఎంఎస్‌పీ)లకే ధాన్యం విక్రయం చాలని కోరారు. రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టి, నిర్దేశ ప్రమాణాలకు అనుగుణంగా ఉందేలా చూసి విక్రయం చేయాలని సూచించారు. వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోవడం ద్వారా ధాన్యం రవాణాను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, ఇతర రైతుల ధాన్యం రవాణాలో భాగస్వాములై అదనపు ఆదాయం పొందవచ్చని వివరి ంచారు. అనంతరం మండలంలోని వాహిని కాలేజీలో నిర్వహించిన "ప్యాడీ ప్రొక్యూర్మెంట్ అవగాహన శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ టి.వి. సతీష్, తిరువూరు డివిజన్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కె.మాధురి, మొత్తం 59 ప్రొక్యూర్మెంట్ సపోర్టింగ్ ఏజెన్సీల ప్రతినిధులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

ఎస్.టి.ఎస్.బిల్డ్స్, విజయవాడ, ... నగర్, ఆంధ్ర పత్రిక కాలనీ, డోరు నెం. 48-107/1-గనివ నివాసముండు పత్తి వెంకటేశ్వర రెడ్డి గారి కుమారుడు పత్తి దినేష్ రెడ్డి గారి తరపున భార్య ... ... ప్రయోగారు ప్రాయంచియున్న రికార్డు.

నా భర్తగారైన పత్తి దినేష్ రెడ్డి గారికి సర్వ హక్కులు గల విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, ... ఆంధ్రపత్రిక కాలనీ, ముత్యాలంపాడు ఆర్.యస్.నెం.6, వర్ట్ డివిజన్ ఎన్.యస్.నెం.5/1సి, ప్లాటు నెం. 73, మున్సిపల్ వార్డు నెం. 21/8, పాత అసెస్మెంటు నెం.18998/25A/4, కొత్త అసెస్మెంటు నెం. 130022, డోరు నెం. 48-106/1-5కు వున్న ... చ.గ.112.12లు స్థలము నదరు స్థలమునందు నిర్మించబడియున్న ఆర్.సి.సి. ... గ్రౌండు, ఫస్టు ఫ్లోర్లు గల దానితో సహా లక్ష్మీ విలాస్ కార్పొరేషన్ బ్యాంక్, ... Memorandum of Deposit of Title Deed ది.29-09-2017న చేసిన ... సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం. 10434/2024గా రిజిస్ట్రేషన్ చేయించి యున్న Memorandum of Deposit of Title Deedను ... - 52/2009 ULC Vijayawada Rigister ... ది.15-10-2025న ... ... Memorandum of Deposit of Title Deed ... -52/2009 ULC Vijayawada Rigister ... ...

... Memorandum of Deposit of Title Deed నెం. 10434/2024 ... -52/ 2009 ULC Vijayawada Rigister చేసిన ... ...

షేక్ యూనస్ అక్బర్, న్యాయవాది
... విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా.
సెల్ నెం. 9080487786
విజయవాడ, తేది : 17-10-25

ఏసీబీ వలలో వాణిజ్య పన్నులశాఖ సబార్డినేట్

- భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-విజయవాడ: వాహన యాజమాని వద్ద లంచం తీసుకుంటున్న ఆఫీస్ సబార్డినేట్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన గురువారం రాత్రి నగరంలోని పాత బస్తీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నగరంలోని వాణిజ్యపన్నుల శాఖ గవర్నర్‌పేట సర్కిల్‌లో ఆఫీస్ సబార్డినేట్‌గా కొండపల్లి శ్రీనివాసరావు పనిచేస్తున్నాడు. పాతబస్తీ సుబ్బరామయ్యవీధిలోని జెండాచెట్టు వద్ద 8వ తేదీన ఎలక్ట్రికల్ లోడుతో వస్తున్న ఒక వాహనాన్ని ఆపి అందులో ఉన్న సరుకుకు బిల్లు చూపించాలని అడిగాడు. వాహనదారుడు వివిధ రూపాల్లో చెల్లించిన బిల్లులను అతనికి చూపించగా దానిని చింపేసి వాహనాన్ని వన్‌టౌన్‌లోని ఓ ట్రాన్స్‌పోర్టు కార్యాలయం వద్దకు తరలించి తనకు రూ.40 వేలు లంచం కావాలని డిమాండ్ చేశాడు. వాహనయజమాని వద్ద అంతసొమ్ము లేకపోవడంతో దుకాణయజమాని జోగారావు చౌదరిని అక్కడకు పిలిపించాడు. జోగారావు చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని అతనికి ఎంత నచ్చజెప్పినా వినకపోవటంతో చేసేది లేక ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఏసీబీ డీఎస్పీ ప్రసాదరావు ఆదేశాల మేరకు సీఐ రంగారావు అక్కడ చేరుకుని జోగారావు చౌదరి వద్ద రూ 16వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకొని అతని నుంచి నగదును స్వాధీనం చేసుకున్నాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టుకు తరలించారు. చేసి శుక్రవారం కోర్టుకు తరలించారు.

రాకేష్ కిషోర్‌పై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - చల్లపల్లి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయిపై దాడిచేసిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై సుమోటోగా కేసునమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గౌరవాన్ని నిలపాలని ఎమ్మార్పీఎస్ నేతలు నినదించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశానుసారం సీజేఐపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం డీటీ శ్రీలతకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నేతలు కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలియా, కొల్లూరు సురేంద్ర, కొక్కిలిగడ్డ రమేష్, మట్టా శ్రీనివాసరావు, తాడంకి శ్రీకాంత్, కొమ్ము మల్లిబాబు, బాబూరావు, చింతయ్య, శశిబాబు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములపై విచారణ జరపాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): తిరుపతి జిల్లాలో కల్కి ఆక్రమించిన అటవీ భూములపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేత విచారణ చేయించాలని భారత హేతువాద సంఘం అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మే నెలలో అటవీశాఖమంత్రి పవన్‌కళ్యాణ్ వైసిపి నేత పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవి భూములను రక్షించలేని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించటం పట్ల తాము హర్షిస్తున్నామన్నారు.అలాగే అదేజిల్లాలో కల్కి అని ఒక దొంగస్వామి వందలాది ఎకరాలు అటవీభూములను ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తుంటే అక్కడి అధికారులపై చర్యలకు ఆదేశం చక పోవటానికి కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకరికి ఒక న్యాయం, ఇంకొకరికి ఇంకొక న్యాయమా అన్నారు. తిరుపతి జిల్లాలోని రెవిన్యూ అధికారులు కల్కి ఆశ్రమ నిర్వాహకుల మధ్య క్విడ్ ప్రొకో గుట్టురట్టు చెయ్యాలన్నారు. కంద్రిక మండలములో కొట్లాదిరూపాయల సర్వేనంబరు 295లోని అంజూర్ అటవీభూమి నందు 21 ఎకరాలు కల్కి ట్రస్టు ఆక్రమించి, ఏవిధమైన అనుమతులులేకుండా ఆశ్రమం పేరుతోమోసం చేస్తున్నారన్నారు. డిప్యూటి సీఎం వెంటనే జోక్యం చేసుకుని అధికారులు ,కల్కి ఆశ్రమా నిర్వాహకులమధ్య ఉన్న క్విడ్ ప్రోకో గుట్టును తేల్చాలని డిమాండ్ చేశారు.ఆక్రమించిన అటవీభూములపై ఒక విచారణ కమిటీవేసి, బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులను పెట్టి శిక్షించాలని ఆక్రమించిన భూములను స్వాధీనంచేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సినియర్ జర్నలిస్ రంగారెడ్డి, పూర్ణగాంధీ, జగన్మోహన రావు, శివకృష్ణ, పాల్గొన్నారు

CHANGE OF NAME

I, **KANDI RAMADEVI** (Old Name), D/o. **KANDI BRAHMA REDDY**, resident of Door.No: 11-8-1, Jagannadham street, Kothapeta, Vijayawada (Urban), Krishna District, Andhra Pradesh - 520002. My name has been changed after surrender in **BRAHMA KUMARIS ORGANISATION** as **RAMYA BRAHMA KUMARI** (new name). Hereafter my name known as **RAMYA BRAHMA KUMARI**.

జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-విస్సన్నపేట : జీఎస్టీ రాయితీ అంశంపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో సిహెచ్. చిన్నరాట్నాలు జీఎస్టీ రాయితీ వల్ల వస్తువుల ధర తగ్గింపు, తద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు కలిగే ప్రయోజనాలు వివరించారు.

POTTI SRIRAMULU CHALAVADI MALLIKARJUNA RAO COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (AUTONOMOUS)

Sponsored by SKPVV Hindu Schools' Committee, Estd : 1906
Approved by AICTE, New Delhi, Affiliated to JNTUK Kakinada.
Accredited by NAAC, NBA for B.Tech Programmes in CSE, ECE, EEE, DME & DCE.
ISO 9001:2015 Certified ; COLLEGE CODE : KT

Admissions Notification for B-Category Seats
UNDER MANAGEMENT QUOTA
In B.Tech for the Academic Year 2025-26

Name of the Course	EEE	ECE	CSE	CSM	CIC	AID	CSO	CSD	CAI
Intake	60	120	240	60	60	60	60	60	60
Under B-Category	18	36	72	18	18	18	18	18	18

Interested and eligible candidates who have not taken admission anywhere so far, are requested to bring all the relevant original certificates, Xerox copies of 10th, Inter, TC, EAPCET Rank Card and 3 Passport size photos and contact in office on or before 23-10-2025 between 10.00 AM to 5.00 PM on all working days. The selection procedure will be made as per APSCHE guidelines.

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : వైద్య విద్యపై మక్కువతో, వైద్య వృత్తిని చేపట్టాలని కలలు కంటున్న రాష్ట్ర యువత ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ నీట్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగర్ లోని ధర్నా చౌక్‌లో చేపట్టిన మూడు రోజుల రిలే నిరాహార దీక్ష శిబిరంలో రెండవ రోజు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కేవలం 30 సీట్లు మాత్రమే పెరిగాయని గుర్తు చేశారు. ప్రైవేటు వైద్య కళాశాలలు కన్వీనర్ కోటా పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతోందన్నారు. సీట్ల పెంపు సమస్యను పరిష్కరించాలని దీక్షా శిబిరంలో పాల్గొన్న పలువురు తల్లిదండ్రులు నినాదాలు చేశారు. శిబిరంలో ఆంధ్రప్రదేశ్ నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్,కార్యదర్శి రంగారావు, ఉప కార్యదర్శులు రాధిక, కల్పన, అనూష,లలిత, మాధవి, అరుణ తదితరులతో సహా నీట్ పేరెంట్స్ బాబ్జి, చంద్రశేఖర్, గణపతి రావు, రఫీ, కిషోర్, మూర్తి పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ లెనిన్‌బాబు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొ రేషన్ : నగరపాలక సంస్థ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ లెనిన్‌బాబు హెచ్చరిం చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర రోడ్లపై చెత్త వేసిన, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతివారం నిర్వహించే మొబైల్ కోర్టులో భాగంగా శుక్రవారం పటమటలోని సర్కిల్-3 కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 30 కేసులపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కేసులను విచారించిన న్యాయమూర్తి నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.9540 జరిమానా విధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మరోసారి ఈ విధంగా నిబంధన లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించి రోడ్లపై చెత్తవేసినా, మురుగు ప్రవాహానికి ఆటంకం కలిగించినా, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన ప్రతి ఒక్కరూ మొబైల్ కోర్టుకు హాజరు కవాల్సిందేనని స్పష్టం చేశారు. ఏఎంఓహెచ్-3 డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, శానిటరీ సూపర్వైజర్లు బాలాజీ శ్రీనివాసమూర్తి, సర్కిల్-3 శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

చీఫ్ జస్టిస్ పై చెప్పుల దాడి దారుణం

– బల్లారపు జగదీష్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై ఒక న్యాయవాది సాక్షాత్తు సుప్రీం కోర్టు లోనే,చెప్పులతో దాడి చేయడం దారుణమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాన్ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బల్లారపు జగదీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. రాజ్యాంగ పరిరక్షకులైన సుప్రీం చీఫ్ జస్టిస్ పై చెప్పులిసరడం చాలా అన్యాయమన్నారు. దళితుడైన సీజే గవాయి ని ఆ విధంగా అవమానించడం,మొత్తం దళిత సామాజిక వర్గాన్ని అవమానించడం గానే తాము భావిస్తున్నామన్నారు. రాజ్యాంగ పరిరక్షకులైన సుప్రీం సీజేని ఇలా అవమానించడం,భారత రాజ్యాంగాన్ని-రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆ గౌరవపరచడమే నన్నారు. మనువాద మతోన్మాద తీవ్రవాద శక్తుల ప్రేరణ తోనే ఆ న్యాయవాది ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ఇలాంటి దుష్ట చర్యలకు పాల్పడే వారిని రాజ ద్రోహం క్రింద కఠిన చర్యలు గైకొనాల న్నారు. భవిష్యత్తులో రాజ్యాంగాన్ని-న్యాయమూర్తులను-అంబేద్కర్‌ను అవమానించే వ్యక్తులు శక్తులను కఠినంగా శిక్షించాలని,రాష్ట్ర కార్యవర్గం,అధ్యక్షులు డాక్టర్ జగదీష్ కుమార్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర- గంపల గూడెం: గంపల గూడెం మండలం నుండి డీఎస్సీ ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులను వారి తల్లిదండ్రులతో సహోలి వారి వారి గృహాలను సందర్శించి వారి ఇంటి వద్దనే పీఆర్ టీయూ గంపలగూడెం యూనిట్ ఘనంగా సన్మానం నిర్వహించారు ఇప్పటివరకు 20 కుటుంబాలను సందర్శించి నూతన ఉపాధ్యా యులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. మిగిలిన కుటుంబాలను త్వరలో కలిసి సన్మానోత్సవం నిర్వహిం చడం జరుగుతుంది. నూతన ఉపాధ్యాయులు వారిని కని పెంచి ఇంతటి వారిని చేసిన తల్లిదండ్రులను ఇప్పటి నుండి వృద్ధాప్యం, జీవిత పర్యంతంవరకు చక్కగా చూసుకోవాలని పీఆర్ టీయూ పెద్దలు హితవు పలికినారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ గంపలగూడెం అధ్యక్ష, కార్యదర్శులు నేరెళ్ల రంగనాథ్, జిడుగు రమేష్, తిరువూరు, గంపలగూడెం, ఏ.కొండూరు మండలాల టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నరెడ్ల సంజీవ రెడ్డి, జిల్లా నాయకులు మేరుగు. జయశీలనరావు, అట్లూరి సుధాకర రెడ్డి, గంపలగూడెం మాజీ ప్రధానోపాధ్యాయులు బొల్లెపోగు. కిరణ్ కుమార్, తిరువూరు పీఆర్‌టీయూ మాజీ ప్రధాన కార్యదర్శి కంబాల నాగరాజు, కొలకలూరి శరత్ బాబు, దొంతాల. మురళీ మోహన్, మేరుగు సురేష్, రేగళ్ల అంజిరెడ్డి, కోటేరు శ్రీనివాసరెడ్డి, నల్లపు కాంతారావు పాల్గొన్నారు.

ప్రయాణీకులకు అధునిక సౌకర్యాలను కల్పనకు రైల్వే కృషి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : ప్రతి ప్రయాణీకుడికి అత్యు న్నతమైన అధునిక సౌకర్యాలను కల్పనే లక్ష్యంగా రైల్వేలు కృషి చేయ టమే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నామని అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీనివాస్ రావు కొండా తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ సంవాద్ ప్రచారంలో భాగంగా శుక్రవారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఇంటరాక్టివ్ సిటిజన్ ఎంగేజ్‌మెంట్ సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, స్థానికుల నుండి సమగ్రత పట్ల నిబద్ధత వ్యక్తం చేయడం,రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణీకుల కేంద్రీకృత అభివృద్ధిని పునరుద్ఘాటించారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో అమృత్ సంవాదం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయాణికులు చురుకుగా పాల్గొని, రైలు సేవలు మరియు స్టేషన్ సౌకర్యాలకు సంబంధించిన వివిధ ప్రశ్నలు మరియు సూచనలను లేవనెత్తారు. విజయవాడ- బెంగళూరు మధ్య కొత్త రైలు కోసం ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.మహిళల భద్రతకు ఎక్కువ మంది మహిళా ఆర్పీఎఫ్ సిబ్బందిని నియమించడం, పెద్ద డిజిటల్ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయడం, ప్రయాణీకుల సమాచారం కోసం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లను ఎక్కువగా ఉపయోగించడం, అమరావతి స్టేషన్ అభివృద్ధి స్థితిపై వంటి అనేక మంది అభిప్రాయాలు తెలిపారు. అనంతరం ఈ కార్య క్రమంలో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (పర్యావరణ,గృహ నిర్వహణ నిర్వహణ) ఎం. వంశీకాంత్,ప్రజా సంబంధాల అధికారి నుస్రత్ ఎం. మందరూపర్, విజయవాడ స్టేషన్ స్టేషన్ డైరెక్టర్ శైలజ,తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర-విజయ వాడ కార్పొరేషన్ : దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణకు ప్రతి వారం ప్రతి ఇంట్లో ఫ్రైడే ఫ్రైడే నిర్వహించాలని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం దేవినేని గాంధీపురం, శాంతి నగర్ ప్రాంతాలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించి దోమలు పెరగకుండా అంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ బయోలజిస్ట్ కామేశ్వరరావు, మలేరియా సిబ్బంది, ఏఎన్‌యంలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

మీడియా వేదింపులపై ఆర్డీవో ఫిర్యాదు

విశాలాంధ్ర-ఉయ్యూరు: నేటి సమాజంలో మీడియా స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇటీవల పలు పత్రికలు, మీడియా ఛానల్ పై జరుగుతున్న వరుస దాడులను, నిరసిస్తూ శుక్ర వారం ఉయ్యూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ప్రతినిధులు పాత్రికేయ మిత్రులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా యూఎఫ్ఆర్టీ ఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు పాలకు లకు మధ్య వారధిగా ప్రచార సారధిగా వాస్తవాలను ఎప్పటికప్పుడు చేరవేసే ప్రతినిధులుగా మీడియా సంస్థలు విధులు నిర్వహిస్తున్నాయన్నారు. ఏ క్రమంలో ఆయా మీడియా సంస్థలపై విచక్షణారహితంగా ప్రభుత్వాలు ఇతర పార్టీల ప్రతినిధులు దాడులు చేయడం నిరంకుశంగా పత్రికా స్వేచ్ఛను హరించేలా వ్యవహరించడం సరికాదు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు దిన పత్రిక, ఛానల్‌పై దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. రోజుకి పెరుగుతున్న దాడులను సమాజంలోని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. దళిత ఐక్యవేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ మాట్లాడుతూ మీడియా సంస్థలను రాజకీయాల కతీతంగా పాలకులు చూడాలన్నారు. అధికార పార్టీ దొరహంకారంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మీడియా సంస్థపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయన్నారు. భద్రతలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు యంత్రాంగం ద్వారా తప్పుడు కేసులు నమోదు చేయించడంతో పాటు అక్రమ కేసులు బనాయించి యాజమాన్యాన్ని సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజారక్షణ కోసం విధులు నిర్వహించాల్సిన యావత్ పోలీసు యంత్రాంగం అధికార ప్రభుత్వానికి తలకి నిబంధనలకు విరుద్ధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం సరికాదన్నారు. సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త తూమాటి సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మీడియా సంస్థలకు రక్షణ లేకుండా పోయిందన్నారు మీడియా స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వాలు విధులు నిర్వహించడం బాధాకరమన్నారు. ప్రజా సంక్షేమ కోసం రాష్ట్రాల అభివృద్ధి కోసం మీడియా సంస్థలు తమ వంతు సమయంలో భాగంగా నిజాన్ని నిర్భయంగా ప్రకటిస్తే ఓర్చుకోలేని దుస్థితిలో ప్రభుత్వాలు పాలకులు విధులు నిర్వహించడం సరైనది కాదన్నారు. యుఆర్టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, దళిత ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పెనుమాల నాగ కుమార్, ఉయ్యూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సోలే సురేష్, కౌన్సిలర్ గోన మదన్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, వైసిపి పెనమలూరు నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం చైతన్య, ఎస్ టి విభాగం జిల్లా అధ్యక్షులు బ్రహ్మం, నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ శ్రీకాంత్, షేక్ అబు కలాం, కార్యదర్శి మెండాల వీర రాఘవ, ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముగిసిన జీవన ఎరువుల వారోత్సవాలు

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రాంగణంలో కేవీకే శాస్త్రవేత్తల బృందం డా. యం.వెంకట లక్ష్మీ, డా.కే.రేవతి జీవన ఎరువుల అవగాహన వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. జీవన ఎరువులు వినియోగించు విధానాన్ని నైపుణ్యత ప్రదర్శన ద్వారా విత్తనశుద్ధిపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. నేలలో ఉన్న పోషకాలు కరిగి మొక్కలకు పోషకాలు అందించడం భూమి సారవంతం పెరగడం జరుగుతుందన్నారు. కేవికే శాస్త్రవేత్తలు , రైతులు పాల్గొన్నారు.

మనస్థాపంతో మహిళ మృతి

విశాలాంధ్ర-గన్నవరం:మనస్థాపంతో మృతి చెందిన మసిముక్కు సీతా మహాలక్ష్మి మహిళ అని చూడకుండా ఇంటికి తీసుకు వెళ్లి కట్టేసిన వైనం ఒక దారి వివాదంలో కట్టేసి కొట్టటం చోటు చేసుకొంది. ఆగస్ట్ 15న ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ లో కంప్లెయింట్ చేసిన పట్టించుకోని పోలీసులు, మళ్ళీ గొడవకు దిగడంతో మళ్ళీ ఎక్కడ తీసుకువెళ్లి కట్టేస్తారేమోనని మనస్థాపానికి గురై మృతిచెందిందని ఉంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పైడమ్మ గుడి పాలకమండలి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-పెడన : పెడన పైడమ్మ అమ్మ వారి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం దేవస్థానం ప్రాంగణంలో వైభవంగా జరిగింది. రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు పర్యవేక్షణలో దేవస్థానం ఈవో గోవాడ వెంకటకృష్ణారావు సహకారంతో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు పాలక్ మండలి సభ్యులచే ప్రమాన స్వీకారం చేయించారు. పాలకమండలి సభ్యులుగా బొడ్డు ఆనందరావు, మల్లంపల్లి శ్రీనివాస రావు, మామిడి సునీత, కోమట్ల సాంబశివ రావు, బొల్లా. యల్లారమ్మ, శీలం నాగ సత్యనారాయణ, కోరుమిల్లి ఝాన్సీ, శానాపతి. దుర్గాభవాని, చంద్రు. వడ్డీ కాసులు, దాసు శ్యామ్ లు ప్రమాణ స్వీకారం చేశారు. తమకు ఈ పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, ఎంపీ వల్లభనేని బాలసౌరి, రాష్ట్ర బీసీ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కు మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందు మండలి సభ్యులు పండితులు రెండు చింతల భవాని నేతృత్వంలో పైడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మండలి సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.పాలక మండలి సభ్యులు బొడ్డు. వేణుగోపాలరావు ని ఘనంగా సత్కరించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ళ ప్రసాద్, టిడిపి నాయకులు యక్కల శ్యామలయ్య, చందన. నారాయణ రావు, బళ్ళ పద్మావతి, కమ్మగంటి వెంకటేశ్వరరావు, పరసా జితేంద్ర, శానా పతి. అజయ్ కుమార్, కుర్షిద్ బేగం, మేడక కిషోర్,బొడ్డు. బిజెపి నాయకులు మామిడి లక్ష్మీనారాయణ గుప్తా, కొల్లూరి. రాధాకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కౌన్సిలర్ మట్టా. శివపావని, పత్తిపాటి వెంకటరమణ, కూనపరెడ్డి రంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కంకిపాడు: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పీకా ఇమ్మానుయేలు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. తోట్లవల్లూరు మండలంలోని బొడ్డపాడు వల్లూరు పాలెం తోట్లవల్లూరు భద్రిరాజుపాలెం చాగంటిపాడు వల్లూరు పాలెం రొయ్యూరు గ్రామాలలో శుక్ర వారం ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేలు మాట్లాడుతూ 12 పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, వెంటనే ఐ ఆర్ 30% ప్రకటించాలని అనవసరమైన యాప్ల భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు తోట్లవల్లూరు మండల అధ్యక్షులు ఐ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పి రవి ఆర్థిక కార్యదర్శి బాల ప్రసాద్ రాజు కంకిపాడు మండల ప్రధాన కార్యదర్శి జి సాంబశివరావు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో క్రీడారంగానికి ఊపు

- క్రీడా సామగ్రి, ఆట బొమ్మలు మరింత చౌకగా లభ్యం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జీఎస్టీ 2.0 సంస్కరణలతో క్రీడా రంగానికి కొత్త వెలుగులు వచ్చాయని.. ఈ రంగానికి మరింత ఊపు వచ్చేలా క్రీడా సామగ్రి, ఆట బొమ్మలు మరింత చౌకగా లభ్యమవుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వద్ద ప్రత్యేక ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తాయని జీఎస్టీ సంస్కరణలతో ఎంఎస్ఎంఈలు కూడా క్రీడా పరికరాల తయారీ విభాగంలో పెట్టుబడులు పెట్టే అవకాశముందన్నారు. జీఎస్టీ జేసీ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదాహరణకు గతంలో రూ. 1,120 ఉన్న క్రికెట్ బ్యాటు ఇప్పుడు రూ. 1,050కే లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను ఆదుకోవాలి

- మెప్మా డైరెక్టర్‌ను కలిసిన ఐడిఎంఎ నాయకుడు జి సతీష్

విశాలాంధ్ర-విజయవాడ: ఎటువంటి అనుభవంలేని మెప్మా డైరెక్టర్లతో విభిన్న ప్రతిభావంతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇండియన్ డిజేబుల్డ్ యంపవర్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి సతీష్ అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులు మెప్మా ద్వారా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉపాధి కల్పిస్తుంది కానీ నెల్లూరు, గుంటూరు, ఎన్.టి.ఆర్ జిల్లాలతో పాటు పలు జిల్లాలలో స్వయం సహాయక సంఘాల గ్రూపుల గురించి కనీస అవగాహన కూడా లేకపోవడం శోచనీయమన్నారు. స్వయం సహాయక సంఘాల గ్రూపులను ఏర్పాటు చేసి వారికి మెప్మా ద్వారా బ్యాంకు రుణాలను అందించి వారికి సమైక్యలు ఏర్పాటుచేసి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాయో వాటికి సమానంగా దివ్యాంగులు కూడా అభివృద్ధి పథకాలను అందుకోవాలని జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 చెబుతుంది కానీ నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ లీలారాణి, గుంటూరు ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, ఎన్.టి.ఆర్ జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్‌లకు దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులు అంటేనే తెలియకపోవటం విచిత్రంగా ఉందన్నారు. తమకు మెప్మా మిషన్ డైరెక్టర్ గ్రూపులను ఏర్పాటు చేయమని ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని చెప్పారు. చాలా జిల్లాలలో బ్యాంకు రుణాలు పొందటానికి ప్రయత్నించే క్రమంలో దివ్యాంగుల పట్ల చాలా చులకనగా బ్యాంకు అధికారులు ప్రవర్తిస్తున్న తీరు హక్కులను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. హక్కుల చట్టం 2016 ప్రకారం విచారించి సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకొని ప్రభుత్వం మెప్మా ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులకు అదే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా, బాలాజీ ఉమామహేశ్వర లాల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, దహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, ప్రమాదాల నివారణకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని, ముఖ్యంగా జిల్లాలోని మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి నంబర్ 65, జాతీయ రహదారి216 లపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాలకు నిలయమైన బ్లాక్ స్పాట్లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన చోట్ల ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐ పవర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎన్నిమార్లు చెప్పినా అమర్చకపోవడం పట్ల జాతీయరహదారుల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇది సరైనది కాదని హెచ్చరించారు. మచిలీపట్నం నగరంలోని ప్రధాన రహదారులపై యూటర్న్ తీసుకువచ్చే వాహనాలు, ఆవాహనాలకు ఎదురుగా వచ్చే ఇతర వాహనాలు పరస్పరం ఢీకొని ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బారికేడ్లకు బదులుగా ఎత్తు తక్కువగా ఉండే సిమెంట్ దిమ్మలు ఏర్పాటు చేయాలని, వాహనచోదకునికి వచ్చే వాహనం కనిపించి ప్రమాదాలు జరుగకుండా ఉంటాయన్నారు. జంక్షన్‌ల వద్ద పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వివి. నాయుడు, జిల్లా రవాణాధికారి ఎన్ఎస్ ఎన్ఎస్ శ్రీనివాస్, జడ్పీ సీఈఓ కన్నమనాయుడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రహదారులు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేశ్వరరావు, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్. కుముదిని సింగ్, డిఎంహెచ్ఓ డా. వెంకట్రావు, జిల్లా ప్రజారవాణా అధికారి వెంకటేశ్వర్లు, జాతీయ, రాష్ట్ర రహదారులు, పోలీస్ తదితర శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై డీఎల్పీఓ విచారణ

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల గ్రామపంచాయతీలో 2024-25 సంవత్సరములో నిధులు దుర్వినియోగానికి పాల్పడిన జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులు, బిల్ కలెక్టర్ జంగం వెంకట గుప్తాలపై శాఖాపరమైన చర్యలకు జిల్లా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు విజయవాడ డిఎల్పిఓ ఎన్ఎల్వి రాఘవన్ తెలిపారు. మండల కేంద్రమైన కంచికచర్ల గ్రామ పంచాయతీలో 24.41లక్షల రూపాయల నిధులు గోల్ మాల్ పై విజయవాడ డివిల్ పిఓ ఎన్ఎల్వి రాఘవన్ కంచికచర్ల పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిపారు. 2024-25 సంవత్సరములో ప్రజల నుండి వివిధ రకాల పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులతో పాటు కంచికచర్ల పంచాయతీకి రాబడిన వివిధరకాల సొమ్ము 24.41 లక్షల రూపాయల నిధులు ఇరువురు ఉద్యోగుల ద్వారా దుర్వినియోగం అయినట్లు డి ఎల్ పి ఓ రాఘవన్ నిర్ధారించారు. విచారణ అనంతరం డిఎల్పి ఓ రాఘవన్ విలేకరులతో మాట్లాడుతూ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన కంచికచర్ల పంచాయతీ అప్పటి జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులు, బిల్ కలెక్టర్ జంగం వెంకట గుప్తాలపై చర్యలకు జిల్లా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. కంచికచర్ల పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయినట్లు తన దృష్టికి రావడంతో శాఖాపరమైన విచారణకు ఇరువురు ఉద్యోగులకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇరువురు ఉద్యోగులు వివిధ రకాల పన్నుల రూపంలో రాబడిన సొమ్ము పంచాయతీకి జమ చేయకుండా నిధులు దుర్వినియోగం చేశారని విచారణలో తేలినట్లు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులు 13,30,420 రూపాయలు దుర్వినియోగం చేసినట్లు తేలిందని, బిల్ కలెక్టర్ జంగం వెంకట గుప్తా 11,10,280 రూపాయల నిధులు దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నిధులు తాము వివిధ రకాల పనులకు ఖర్చుపెట్టినట్లు చెబుతున్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధమని, వసూలు కాబడిన సొమ్ము పంచాయితీకి జమ చేసిన తర్వాతే, అర్హత కలిగిన బిల్స్ ఉంటే పంచాయతీ సర్పంచి, సెక్రటరీ ద్వారా ఖర్చు చేయాల్సి ఉంటుందని, కాబట్టి నిధులు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించి నట్లు తెలిపారు. పంచాయతీకి జమ చేసిన తర్వాతే ఖర్చు పెట్టాల్సి ఉంటుంద న్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన నాగులు, వెంకట గుప్తాలు పంచాయతీ సెక్రటరీకి తెలిసే ఖర్చులు చేశామని చెప్తుండటంతో, అప్పటి కార్యదర్శులు మీర్జావలి రవికుమార్ లను కూడా పిలిచి విచారిస్తున్నట్లు తెలిపారు. ఈవో ఆర్డీ నాని బాబు, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యంలు విచారణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోన్న నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో స్థానిక మొగల్ రాజపురంలోని వీరమాచనేని పెద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ శేఖర్‌బాబు మాట్లా డుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల మీ భవిష్యత్తును మాత్రమే కాక దేశభవిష్యత్తును కుడా ప్రమాదంలోకి నెట్టినట్లే న్నారు. మత్తుపదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటి వాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తు తాయన్నారు. యువత వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవు తుందని, మొదట్లో సరదాగా తీసుకునే మత్తు పదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలవుతారన్నారు. చెడు అలవాట్లు అనేవి ఒకరు నుంచి ఒకరు అలవాటు పడి ప్రమాదస్థాయికి చేరుకుంటారని, క్యాన్సర్ ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, స్నేహితులు, మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దని చెప్పాలని సూచించారు. మత్తు పదార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దని, వాటివల్ల ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సంబంధాలను కోల్పోతారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్ నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మా మాట్లాడుతూ ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని తెలిపారు. ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ నూజివీడు పొలసానపల్లిలోని బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి మత్తు పదార్థాలకు బానిసలైన విద్యార్థులు, యువతకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు ఫోన్ నంబర్ 9490492020లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ కో-ఆర్డినేటర్లు రమేష్, లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు సల్మా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలిగిన వీధి దీపాలు



విశాలాంధ్ర -ఏ కొండూరు : ఏ కొండూరు మండలం ఏ కొండూరు ఎక్స్ రోడ్ పరిధిలో గల చైతన్య నగర్ బీసీ కాలనీ నందు శుక్రవారం వీధి దీపాల మరమ్మత్తులను పంచాయతీ కార్యదర్శి సుధాకర్ దగ్గర ఉండి చేయించి మరమ్మత్తులకు గురి అయిన వీధి దీపా లను వెలిగేల చర్యలు తీసుకు న్నారు. ఇదే విషయంపై రెండు రోజుల క్రితం విశాలాంధ్రలో కథనం ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే బీసీ కాలనీ లో వీధి దీపాలు వెలగడంతో బీసీ కాలనీకి చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శి సుధా కర్‌ను అభినందించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అరణ్యంల ఉండడంతో పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో వైద్యశాల ప్రాంగణంలో శుభ్రపరచటం జరిగిందని పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు.

CHANGE OF NAME & SURNAME

I, FATIMUNNISA (Old Name), W/o. SHAIK SHOWKAT ALI, Resident of Door No:5-60-22, Cobald Peta, 5th Line, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name and surname as SHAIK FATHIMA (New Name) W/o. SHAIK SHOWKAT ALI. Hereafter my name and surname is known as SHAIK FATHIMA (New Name) W/o. SHAIK SHOWKAT ALI.

CHANGE OF SURNAME

I, SASIKALYANI JONNALA (Old Name), W/o. JONNALA PURNACHANDRA REDDY, Resident of Door No:4-5-29/135/A, 3rd Lane Vidyanagar, Guntur, Guntur District - 522007, Andhra Pradesh. I have changed my surname as ATHMAKURI SASI KALYANI (New Name) W/o. JONNALA PURNACHANDRA REDDY. Hereafter my surname is known as ATHMAKURI SASI KALYANI (New Name) W/o. JONNALA PURNACHANDRA REDDY.

నగరంలో ప్రైమ్ గోల్డ్ హబ్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ(లబ్బీపేట): నగరంలో ప్రైమ్ గోల్డ్ హబ్ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకోలేని మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కలిగేలా ఈ సంస్థ కొత్త సేవలను ప్రారంభించడం ఎంతో అభినందనీయమని అన్నారు. తాకట్టు లో ఉన్న బంగారాన్ని విడిపించి ఆ రోజు బంగారం మార్కెట్ విలువ ప్రకారం మిగతా సొమ్ము తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించడమే సంస్థ లక్ష్యమని వివరించారు. సెకండ్‌హ్యాండ్ గోల్డ్ ను పారదర్శకంగా విక్రయిస్తారని తెలిపారు. ఈ విధానం ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడమే కాకుండా, విలువైన బంగారం మరల వినియోగంలోకి రావడానికి దోహదపడుతుందన్నారు. ప్రైమ్ గోల్డ్ హబ్ వినియోగదారులకు నమ్మకమైన సేవలు అందించి, పారదర్శకతతో మరింత ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ నిర్వాహకులు సంగంరెడ్డి శివప్రసాద్, సంగంరెడ్డి లలిత అనూష మాట్లాడుతూ సుమారు 4 రాష్ట్రాలలో 10 బ్రాంచ్లో తో ఇప్పటివరకు తమ కస్టమర్లకు సేవలందించామని చెప్పారు. తమ వినియోగదారులకు మరింత చేరువ చేయాలన్న లక్ష్యముతో కొత్తబ్రాంచ్ ఏర్పాటు చేయడంజరిగిందని తెలిపారు. పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ కొత్తగా సెకండ్ హ్యాండ్ జువెలరీ అమ్మకాలను సరికొత్తగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తమ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

జాతీయ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ది నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన 16వ సౌత్ జోన్ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలు తిరుచి మరియు త్రివేండ్రంలలో ఈనెల 14 వరకు నిర్వహించారు. స్థానిక తాడిగడపయందుగల ద ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ షూటర్లు రైఫిల్, పిస్టల్ విభాగాలలో 20 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి డిసెంబర్ 11 నుండి ఢిల్లీ భోపాలులో జరిగే జాతీయ షూటింగ్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక అయినట్లు అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత పొందిన వారిలో రైఫిల్ షూటర్లు వట్టిమల్లి షణ్ముఖ ఋష్యేంద్ర, శ్రీరంగ సాయి చరణ్, పారా ఆశ్రిత్ చౌదరి, వజ్జు దారియా, ఎం. కార్తికేయన్, దాసరి సౌమ్యశ్రీ, చిన్ను తేజస్, కాగిత విద్యావల్లి, కాగిత కుసుమవల్లి, కె. ఎస్.ఎస్ చక్రవర్తి, మల్లి యోక్షిత్ రెడ్డి, షేక్ హబీబా సుహానా, అన్నా బత్తిని రోహిత్ మరియు పిస్టల్ విభాగాలలో కొసన పూర్ణిమ, సోడిశెట్టి ధరణినాథ్, రాజ రాజేశ్వరి, ఒంటెద్దు నాగ లోహిత్ రెడ్డి, గ్రీష్మ సందేశి, అభిలాష్ చంద్ర, రిషిక్ బాబులు అర్హత సాధించారన్నారు. అర్హత పొందిన వారిని రాప్ సెక్రెటరీ డి. రాజ్ కుమార్, షూటర్ల తల్లిదండ్రులు అభినందించారు.

జిల్లా వాలీబాల్, కబడ్డీ జట్ల ఎంపిక



విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పటమట క్రీడా ప్రాంగణంలో అండర్ 14 మరియు 17 విభాగాలలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్స్ శుక్రవారం నిర్వహించారు. ఈ సెలక్షన్స్ కు ఏడు మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఈస్ట్ ఎంఈఓ రాజకుమార్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వలన భౌతిక, మానసిక ఆరోగ్యంతో పాటు పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెంపొందు తాయి అని తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎస్ సత్య నారాయణ మాట్లాడుతూ డివిజనల్ క్రీడా సెలక్షన్స్‌కు సంబం ధించిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంచార్జ్ యమ్. రాజ్‌కుమార్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులు ఎస్ రమేష్, ఎల్ దుర్గారావు క్రీడా సెలక్షన్స్ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయడంతో క్రీడా సెలక్షన్స్ అన్ని సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు.

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రావటం ఆంధ్రప్రదేశ్‌కు సువర్ణ అధ్యాయం

– శాప్ చైర్మెన్ రవి నాయుడు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : విశాఖపట్నం లో గూగుల్ డేటా సెంటర్ రావటం ఆంధ్రప్రదేశ్ కు సువర్ణ అధ్యాయమని శాప్ చైర్మన్ రవినాయుడు, అన్నారు. నారా లోకేష్, బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమల ప్రవాహం మొదలు అయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వం లో పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే పెట్టుబడి పెడతాం అనే పరిస్థితి నెలకొందనీ, గత ఐదేళ్ల పాటు ఒక్క పరిశ్రమ కూడా ఆంధ్రకు రాలేదని విమర్శలు గుప్పించారు. విజయవాడ లోని శాప్ కార్యాలయం నందు శాప్ చైర్మన్ రవి నాయుడు, శుక్రవారం విలేకరుల సమావేశం లో మాట్లాడారు. విశాఖ పట్నం లో గూగుల్ డేటా సెంటర్ రావటం ఆంధ్ర ప్రదేశ్ కు సువర్ణ అధ్యాయమని న్నారు. గత ఐదేళ్ల పాటు ఒక్క ఆంధ్రకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. నారా లోకేష్, బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమల ప్రవాహం మొదలు అయ్యిందన్నారు. పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే పెట్టుబడి పెడతాం అనే పరిస్థితి ప్రస్తుతం నెలకొందన్నారు. కేంద్రం సహకారం తో నారా లోకేష్, కృషితో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తల వద్దకు వెళ్లి పరిశ్రమల కల్పన కు నారా లోకేష్, కృషి చేస్తున్నారన్నారు. గతం లో హైదరాబాద్ వేదికగా చంద్రబాబు పరిశ్రమ పెద్దలకు ఆనాడు ఎలా సహకరించారో అలాంటి సహకారం ఇప్పుడు ఉంటుందని పారిశ్రామికవేత్తలు విశ్వసిస్తున్నార న్నారు. రాష్ట్రంకు పెట్టుబడు లు వస్తేనే అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబు, పవన్, లోకేష్, భావిస్తున్నారన్నారు. విశాఖ లో గూగుల్ పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం జరిగిందనీ, ఒకప్పుడు ఐటీ అంటే హైదరాబాద్, చెన్నై , బెంగుళూరు గుర్తుకు వచ్చేవివని, రానున్న రోజుల్లో వైజాగ్‌గా ఐటీ హబ్‌గా నిలుస్తుందన్నారు.

విజయవాడ శ్రీ కనకదుర్గా ఆలయానికి దివ్యాభరణాలను అందజేసిన కీర్తిలాల్స్

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక వజ్రాలు, బంగారు ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ వజ్రాలతో రూపొంది ంచిన ఆభరణాలను శ్రీ కనకదుర్గా దేవికి సమర్పి ంచింది. ఈ సందర్భంగా కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ తిరుమాం గల్యం, చెవిపోగులు, బుల్లాకు, ముక్కుపుడక, పొట్టు, చంద్రచక్రం మరియు సూర్యచక్రాలతో కూడిన ఈ దివ్యాభరణాలను కీర్తిలాల్స్ యొక్క అత్యాధునిక తయారీ కేంద్రంలో నైపుణ్యంతో కూడిన హస్తకళాకారులు నిశితంగా రూపొందించి, అందజేసినట్లు చెప్పారు. అత్యాధునిక సాంకేతికత సాంప్రదాయ ఆభరణ తయారీ కళతో ఇది మిళితమవుతుందన్నారు. ప్రతి ఆభరణం పురాతన పద్ధతులు మరియు ఆధునిక ఆవిష్కరణలు సమన్వయంతో. దైవిక సౌందర్యం మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉట్టి పడేట్టుగా అద్భుత ఆభరణాలు రూపుదిద్దుకున్నాయన్నారు. అధిక నాణ్యత గల సహజ వజ్రాలు మరియు విలువైన



రత్నాలతో అలంకరించబడిన ఈ ఆభరణాలు భక్తి, కళాత్మకత మరియు హస్తకళ శ్రేష్ఠత యొక్క సమపాళ్ల ప్రతిరూపంగా నిలుస్తున్నాయన్నారు. మాణిక్యాలు మరియు వజ్రాలతో అలంకరించబడిన సూర్యచక్రం బలం మరియు ప్రకాశాన్ని ప్రతిబింబిస్తుండగా, సహజ ముత్యాలతో రూపొందించబడిన చంద్రచక్రం నిర్మలమైన దైవత్వాన్ని సూచిస్తుందని, వజ్రాలతో నిండిన అన్ని పాక్షి మరియు చక్ర నమూనాలతో చెవిపోగులు శిల్పకళా చాతుర్యాన్ని, నాగ యొక్క స్వజనాత్మకతను ప్రతిఫలింపజేస్తాయన్నారు. పగడాలు, కెంపులు, పచ్చలు మరియు వజ్రాలతో అలంకరించిన తిరుమాంగల్యం భక్తి, ఐశ్వర్యం మరియు అదృష్టానికి ప్రతీకగా నిలుస్తుంది. అర్ధ చంద్రుని ఆకారాన్ని ప్రేరణగా తీసుకుని, మాణిక్యాలు మరియు వజ్రాలతో రూపొందించిన పొట్టు ప్రశాంతత మరియు దైవిక ప్రకాశాన్ని ప్రసరి స్తుంది. ఓం మరియు త్రిశూల రూపకల్పనతో ఉన్న ముక్కుపుడక ఆధ్యాత్మిక శక్తిని సూచిస్తుండగా, సొగసైన వేలాడే బిందువులతో తీర్చిదిద్దిన బుల్లాకు సంప్రదాయ బంగారు హస్తకళ యొక్క సున్నితమైన నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. "శ్రీ కనకదుర్గా దేవి కోసం ఆభరణాలను సృష్టించడం మరియు అలంకరించడం మాకు చాలా గౌరవంగా ఉందని, దీనికి తాము హృదయ పూర్వక కృతజ్ఞతలు మరియు భక్తిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం దక్షిణ భారతదేశం అంతటా 15 ప్రత్యేక కీర్తిలాల్స్ షోరూమ్లు మరియు అమెరికా యునైటెడ్ స్టేట్స్ లోని న్యూజెర్సీలో ఒక అంతర్జాతీయ షోరూమ్ ద్వారా తన వారసత్వాన్ని కొనసాగిస్తోందన్నారు. సంస్థ యొక్క సమకాలీన బ్రాండ్ 'గ్లో బై కీర్తిలాల్స్' కూడా దక్షిణ భారతదేశంలో 8 ప్రత్యేక షోరూమలతో ఈ ఉనికిని విస్తరించింది, దీనితో కీర్తిలాల్స్ మొత్తం 24 షోరూమ్ల మైలురాయిని చేరుకుందని చెప్పారు.

స్వ డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రీతిజి జింటా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ ఫైన్ జ్యూవెలరీ బ్రాండ్లలో ఒకటైన స్వ డైమండ్స్, ప్రముఖ భారతీయ నటి ప్రీతి జి జింటాను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా స్వాగతించడం ద్వారా ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. ఆమె నిత్యనూతనమైన అందం, ఆత్మవిశ్వాసంతో కూడిన ఉనికితో, స్వ డైమండ్స్ భారతదేశం, యూఏఈ అంతటా తమ ఉనికిని బలోపేతం చేసుకునే దిశగా ఒక సాహసోపేతమైన అడుగు ముందుకు వేసింది. స్వ డైమండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ గఫూర్ అనాదియన్ మాట్లాడుతూ, తమ కొత్త ప్రచారం, యాజ్ రియల్ యాజ్ యూ.. సహజత్వాన్ని వేడుకగా జరుపుకుంటుందన్నారు. స్వ డైమండ్స్ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైన ప్రీతి జి జింటా, ఈ భాగస్వామ్యంపై తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రూ.200 కోట్ల గ్రీన్ మున్సిపల్ బాండ్ పబ్లిక్ ఇష్యూ

విశాలాంధ్ర-విజయవాడ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) శుక్రవారం సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ (ఎస్ఎంసి) గ్రీన్ మునిసిపల్ బాండ్ల పబ్లిక్ ఇష్యూ లిస్టింగ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమం గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సమక్షంలో జర్గా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుండి ఇతర కీలక సీనియర్ ప్రభుత్వ అధికారులు – దక్షేష్ మావానీ, మేయర్, సూరత్ నగరం, ఆశిష్‌కుమార్ చౌహాన్, ఎండీ, ఎన్ఎస్ఈ, షాలిని అగర్వాల్, సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, డాక్టర్ విక్రాంత్ పాండే, ముఖ్యమంత్రి కార్యదర్శి, జీఈఐ డైరెక్టర్ గుర్జీత్ సింగ్ ధిల్లాన్, డాక్టర్ హరీష్ అహుజా, ఇష్యూయర్ రిలేషన్‌షిప్ అండ్ సస్టైనబిలిటీ హెడ్, ఎన్ఎస్ఈ, కృష్ణన్ అయ్యర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, పర్యావరణ వ్యవస్థ నుండి ఇతర ముఖ్య సీనియర్ ప్రముఖులు పాల్గొన్నారు. 100 కోట్ల బేస్ ఇష్యూ సైజు, అదనంగా 100 కోట్ల గ్రీన్-షూ ఎంపికతో కూడిన ఈ పబ్లిక్ ఇష్యూ, బేస్ ఇష్యూకంటే ఎనిమిది రెట్లు ఎక్కువ సబ్‌స్క్రిప్షన్ పొందింది.

ఓరియంట్ ఎలక్ట్రిక్ తదుపరి తరం లైటింగ్ ఉత్పత్తులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సీకేపీ బిర్లా గ్రూప్‌లో భాగమైన ఓరియంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్, పండుగ సీజన్ ప్రారంభంలో అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు, ప్రాంతీయ ధోరణులనుదృష్టిలో ఉంచుకుని రూపొందించిన సమగ్ర శ్రేణి లైటింగ్ పరిష్కారాలను ఆవిష్కరించింది. అభిమానులలో తన నాయకత్వాన్ని కొనసాగిస్తూ, లైటింగ్ విభాగం కంపెనీకి కీలకమైన వృద్ధి చోదకంగా మారింది. ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో, బ్రాండ్ నిర్మాణంలో పెట్టుబడులు మార్కెట్ వాటాలో స్థిరమైన వృద్ధికి దారితీసింది. వినియోగదారుల ఇటీవలి పోకడలు శక్తి సామర్థ్యం, అధికవాటేజ్, చూసేందుకు సౌకర్యంగా ఉండే డిజైన్‌ను మిళితంచేసే లైట్ల వైపు మార్పును చూపిస్తున్నాయి. స్మార్ట్ లైటింగ్ స్వీకరణ కూడా పెరుగుతోంది. అనుకూల మూడ్ సెట్టింగ్‌లు వృద్ధి చెందుతున్న పోకడగా మారింది. గేమింగ్ సెటప్‌లు, ఇంటి స్పేస్ నుంచి పార్టీ లైటింగ్ వరకుమార్పును కోరుకుంటున్నారు. ఓరియంట్ ఎలక్ట్రిక్ విస్తరించిన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో ఈ ధోరణులన్నింటినీ అర్థం చేసుకుని, ఆధునిక నివాసాల పరిష్కారాల పూర్తి పోర్ట్‌ఫోలియోను అందిస్తోంది.

ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి : కొనకళ్ళ

విశాలాంధ్ర పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపటానికి చేస్తున్న కృషిని ప్రజల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం, బాధ్యత టిడిపి శ్రేణులపై ఎంతైనా ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ సోదరుడు కొనకళ్ళ జగన్నాథం (బుల్లయ్య) ఒక ప్రకట నలలో శుక్రవారం అన్నారు. పెదపారుపూడి మండల నాయకుడు మాదపాటి శ్రీనివాసరావు, అరుంధతి బంధు సంక్షేమ సేవ మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావులు మచిలీపట్నంలోని కొనకళ్ళ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి రాజకీయాలపై చర్చించారు.

అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుకు తక్షణ చర్యలు: కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో, కార్పొరేట్ సామాజిక బాధ్యత, జిల్లా పరిషత్, జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్, ఎంపీలాడ్స్ తదితర నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, బిల్లుల చెల్లింపులపై కలెక్టర్ డీకే. బాలాజీ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పూర్తి చేసిన పనులకు సకాలంలో బిల్లులు రూపొందించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, కాంట్రాక్టర్లకు తుది బిల్లు చెల్లించేంత వరకు అధికారులదే బాధ్యతని, అశ్రద్ధ చేయకుండా బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం ఏర్పాటుకు పైపులైన్ నిర్మాణం, మైక్రోఫిల్టర్ల ఏర్పాటు తదితర పనులకు డీఎంఎఫ్టీ, సిఎస్ఆర్, ఎంపీల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్ కింద జిల్లాకు మంజూరైన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్య నిర్వహణాధికారి సోమశేఖర్, మచిలీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజన్, సిపిఓ భీమరాజు, గనుల శాఖ ఏడి కొండారెడ్డి, ఐసిడిఎస్ అధికారులు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కోడా ఇండియా నుంచి కొత్త ఆక్టేవియా ఆర్ఎస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): భారతదేశంలో 25 ఏళ్ల ప్రయాణాన్ని సంబరాలుగా జరుపుకుంటున్న సందర్భంగా స్కోడా ఆటో ఇండియా , నిజమైన లెజెండ్ అయిన సరికొత్త ఆక్టేవియా ఆర్ఎస్ మోడల్ను తిరిగి తీసుకొచ్చింది. పూర్తిగా-నిర్మించిన యూనిట్గా పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉన్న ఆక్టేవియా ఆర్ఎస్, సరిలేని డ్రైవింగ్ డైనమిక్స్ని, బోల్డ్ డిజైన్ను, ఇంకా ఎక్కడా తగ్గని ఆర్ఎస్ స్పిరిట్ను అందిస్తూ, దేశంలో ఈ పునరాగమనాన్ని నిరూపిస్తూ ఆసక్తి గల వారికి ఎక్స్క్లూజివ్ ఐకాన్గా నిలుస్తోంది. ఆవిష్కరణను పురస్కరించుకొని స్కోడా ఆటో ఇండియా, బ్రాండ్ డైరెక్టర్, ఆశిష్ గుప్తా మాట్లాడుతూ, స్కోడా కుటుంబంలోకి సరికొత్త తరాన్ని ఆహ్వానించాలని ఆత్రుతగా ఉన్నామని అన్నారు. ఈ వైభవాన్ని ఇలాగే కొనసాగిస్తూ, ఈ మార్కెట్లో అభిమానుల ఇష్టాన్ని నిర్వచించే బ్రాండ్గా ఉంటామని తెలియజేయడానికి గర్వంగా ఉన్నామని పేర్కొన్నారు.

మునుకుళ్ళ గ్రామానికి అరుదైన స్థానం

విశాలాంధ్ర-తిరువూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి పోటీలకు మునుకుళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి .రామకృష్ణ తెలియజేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో డివిజన్ స్థాయిలో శుక్రవారం నిర్వహించిన వాలీబాల్ పోటీలలో మునుకుళ్ళ పాఠశాల నుంచి అండర్ 17 పోటీలలో బి. అఖిల.10వ తరగతి అండర్ 14 పోటీలలోషేక్ షమ 9వ తరగతి విద్యార్థినిలు ఎంపికైనందుకు ఆ ఇరువురు విద్యార్థినిలను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వేణి కృష్ణమ్మను పాఠశాల సిబ్బంది అభినందించారు.

ప్రాజెక్ట్‌ల నమూనాలపై పోటీలు

విశాలాంధ్ర- మైలవరం: స్థానిక ఎల్బీఆర్ సీఈ కళాశాల నందు సిఐఐఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రోటోజోన్ 2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐఐఐ లోని ప్రోటోజోన్ 2025 యొక్క మోటోను వివరిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనల పట్ల అవగాహన కల్పించారు. వివిధ విభాగాల నుండి మొత్తం 81 టీములు పాల్గొని, తమ సృజనాత్మకత, సాంకేతిక ప్రతిభను ప్రదర్శించాయి. అత్యుత్తమైన ప్రాజెక్టు ప్రదర్శన చేసిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు.

దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని నిర్వహిస్తూ మండల కేంద్రమైన మొవ్వ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎం.ఆర్.పీ.ఎస్, ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించి వినతిపత్రాన్ని తాసిల్దార్ కే మస్తాన్ కు అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ పైసుమోటా కేసుగానమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు శీలం రాంబాబు మాదిగఆధ్వర్యంలోనల్లజెండాలతో నిరసన నిర్వహించిన కార్యక్రమంలో,ఎం ఎస్ పి కృష్ణా జిల్లాఅధ్యక్షులుసిద్దెల జయరాజు, నియోజకవర్గ అధ్యక్షులు మునిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురివింద వల్ల అబ్రహం, ఎం ఈ ఎఫ్. జిల్లా ఇన్చార్జి బొకినాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ కృష్ణాజిల్లా అధ్యక్షులు పసుమర్తి దినేష్ బాబు, కాటయ్య, రామారావు, బాబూరావు, నాగు, చంటి, బన్ను, భాను, గోపి లతోపాటు జె జె నగర్ బి.జె.ఆర్. యూత్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-చల్లపల్లి : భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ప్రథమ ప్రాధాన్యత ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ జిల్లాస్థాయి కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ప్రపంచాన్నే గడగడలాడించారనీ, జయలలిత, మమతాబెనర్జీ వంటి ముఖ్యమంత్రులు ఎవరికీ తలవంచకుండా ధృఢచిత్తంతో పాలన సాగించటం ఆదర్శప్రాయమన్నారు. విద్యారంగంలో బాలికలే ముందు వరుసలో ఉన్నారనీ, అవకాశాలను అందిపుచ్చుకుని చదువులో ప్రతిభచూపి అన్నిరంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. భారతీయ సం స్కృతిలో ప్రథమ ప్రాధాన్యతగా ఉన్న మహిళలు ఆ తర్వాత అణిచివేతకు గురై ఇంటికే పరిమితమయ్యారనీ, ఎన్నో దురాచారాలకు బలికావాల్సి వచ్చిందన్నారు. ఎందరో సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా మళ్లీ మహిళ అగ్రగామిగా నిలిచిందనీ, అంతరిక్షంలోకి వెళ్లగలిగేలా వృద్ధిని సాధించిందన్నారు. ఐసిడిసిఎస్ పీడీ ఎం.ఎన్. రాణి అధ్యక్షతన జరిగిన సభలో ప్రత్యేకాధికారి పి. సాయిబాబు, ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, సీఐ కె.ఈశ్వరరావు, ట్రైనీ ఎస్ఐ కె.శ్రీలత, ఎంపీడీవో ఆనందకుమారి, ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.వి.మాధవేంద్రరావు, సీడీపీవోలు ఎస్.ప్రసన్న విశ్వనాధ, శేషుకుమారి, మంగ, సముద్రవేణి, బేబి సుకన్య, గ్లోరి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సూపర్వైజర్లు సిహెచ్. ఆదిలక్ష్మి, జె. విశ్రాంతమ్మ, టి.రమానాగమణి, రాజరాజేశ్వరి, డీసీపీవో కిషోర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు. బాలికాదినోత్సవం సందర్భంగా వివిధ అంశాలపై విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందచేశారు.

పెరిగిన లంకమ్మ అమ్మవారి హుండీ ఆదాయం

విశాలాంధ్ర - అవనిగడ్డ: గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో హుండీ ఆదాయం ఈ ఏడాది కొంతమేర పెరిగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు అన్నారు. దివిసీమకు కొంగుబంగారమై, కోరుకునేవారికి శ్రద్ధతో కోర్కెలు తీర్చే విధంగా పూజలు అందిస్తున్న ఆలయంలోని హుండీలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో శుక్రవారం లెక్కించగా, ఆరు నెలల కాలానికి రూ. 7,72,753 రూపాయల ఆదాయం నమోదయిందని తెలిపారు. ఈ మొత్తం ఆదాయం ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు 175 రోజుల కాలానికి వచ్చిందన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఆదాయం రూ. 22,000 రూపాయల పెరిగిందని అన్నారు. హుండీ లెక్కింపులో గ్రామ పెద్దలు అన్నపరెడ్డి వెంకటస్వామి యాసం, శ్రీరాములు, అన్నపరెడ్డి జయభాస్కర్ రావు, యక్కటి కృష్ణ ఆసాధులు, పెనుమూడి చంద్రశేఖర్, తలగడదీవి బాలకృష్ణ, రేపల్లె, హనుమాన్ జంక్షన్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

నేడే వరల్డ్ కూచిపూడి డే వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లాలోని నాట్య క్షేత్రమైనకూచిపూడిలో శనివారం" వరల్డ్ కూచిపూడి డే వేడుకలు-2025"నిర్వహిస్తున్నట్లు సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ వ్యవస్థాపకులు పెదప్రోలు భావన శుక్రవారం వెల్లడించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానము సహకారంతో సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ ఆధ్వర్యంలో పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం 96వ జయంతిలో భాగంగాఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆమె శ్రీ సిద్దేంద్ర యోగి నాట్య కళా పీఠంలో విలేకరులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగాసేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ ప్రతి ఏడాది వరల్డ్ కూచిపూడి డే సందర్భంగా అందజేసే అవార్డులను ప్రకటించారు. దీనిలో మూడు జీవిత సాఫల్య పురస్కారాలు, ఒకసేవపురస్కారాలను వివరించారు.పద్మభూషణ్ వెంపటి చిన సత్యం జీవిత సాఫల్య పురస్కారాన్ని డాక్టర్ వేదాంతంరాధేశ్యామ్, పద్మశ్రీ డాక్టర్.శోభా నాయుడుజీవిత సాఫల్య పురస్కారాన్ని-డాక్టర్ శ్రీ పసుమర్తి శ్రీనివాస శర్మ, లంకా అన్నపూర్ణ దేవి జీవిత సాఫల్య పురస్కారం గుంటూరు సంధ్యా మూర్తి, వెంపటి వెంకట్ సేవా పురస్కారాన్నిసేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ కి నిరంతరం సేవలందించే వి.రమణ కుమారికి అందజేస్తున్నారు ఈ అవార్డుల ప్రధాన ఉత్సవాలను శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి సన్నిధిలో నిర్వహిస్తున్నామన్నారు. అలాగే నాట్య నిష్ణాతులతో ఉదయం పూట ప్రదర్శనా పూర్వక సదస్సులు నాట్య కళా పీఠంలో, నాట్య ప్రదర్శనలు దేవాలయం వద్ద శ్రీ సిద్ద యోగి కళావేదికపై నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్దేంద్రయోగి నాట్య కళా పీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ పాల్గొన్నారు.

ఇక బౌన్స్ కేసులో ఏడాది జైలు శిక్ష, జరిమానా

విశాలాంధ్ర- ఉయ్యూరు : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు శిక్ష, రూ 7 57, 142 లా జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి స్థానిక నివాసి దున్నల మాధవి నుంచి 2020 సంవత్సరంలో స్థానిక నివాసస్తుడు తేలికట్టు నాగరాజు నోటు ద్వారా రూ రూ రెండు లక్షల 50 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ఐదు లక్షల 15000 రూపాయలు తీసుకున్నాడు 2022లో బకాయి చెల్లింపు నిమిత్తం నాగరాజు ఐడిబిఐ చెక్కును అందించాడు ఆమె స్థానిక స్టేట్ బ్యాంక్ శాఖలో డిపాజిట్ చేసిన మాధవికి ఎకౌంట్లో డబ్బులు లేవని తిరిగి ఇవ్వటంతో ఆమె కోర్టు ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన స్థానిక కోర్టు న్యాయమూర్తి శ్రీహరి శుక్రవారం జరిమానా జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

జీఎస్టీపై కూటమి నాయకులు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - గుడివాడ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కూటమి నాయకులు విస్తృత ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు గోకవరపు సునీల్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజుల అధ్వర్యంలో పట్టణంలో పలు ప్రాంతాలలో జిఎస్టిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనావు, లింగం ప్రసాద్, పెద్దు వీరభద్రయ్య, సాంబయ్య, మోజెష్, శ్రీనివాసరావు, దేవేంద్రుడు, జబీన్, లోయ వాసు, నిమ్మగడ్డ సత్యసాయి, నేరుసు కాశి, పోలిసి ఉమా,తులసి రాణి, గొర్ల శ్రీలక్ష్మి, సునీత, జయశ్రీ, ప్రశాంతి, నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు ముందుకు రావడం అభినందనీయం

విశాలాంధ్ర - గుడివాడ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఏ.పి. వాలంటరీ బ్లడ్ సెంటర్ల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి దాతలు ముందుకు వచ్చి రక్తాన్ని అందించడం గొప్ప విషయమని ఐఎంఏ గుడివాడ శాఖ అధ్యక్షులు డా।। మాగంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐఎంఏ (డాక్టర్ పొట్లూరి గంగాధరరావు) హాల్ రక్తదాన శిబిరం క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపును డా।। మాగంటి శ్రీను ప్రారంభించి, మాట్లాడుతూ రక్తం అందించడం అంటే మరొకరి ప్రాణం పోయడమేన్నారు. ఈ శిభిరంలో వైద్యులు, క్రీడా కారులు పాల్గొన్ని రక్త అందించడం గొప్ప విషయమన్నారు. ఈ క్యాంపు కార్యక్రమంలో రక్తదానం చేసిన ఐఎంఏ వైద్యులు మాగంటి శ్రీనివాస్, పొనుకొల్లు శ్రీనివాస్, దేవరపల్లి సూరజ్, ఉండవల్లి సురేష్బాబు, పొట్లూరి వంశీకృష్ణ, పిన్నమనేని శ్రీరామకృష్ణప్రసాద్, సోమూరి రాజా, అజయ్రాజు, పవర్ లిఫ్టర్ కగ్గా శిరోమణి, మెడికల్ ఆఫీసర్ సుందరయ్య, వికెఆర్, వివెబి విద్యార్థులు, వాలంటరీ బ్లడ్ సెంటర్ సిబ్బంది, పాల్గొన్నారు.

విశాలాంధ్ర

సీజేఐపై దాడి యత్నం హేయం

విశాలాంధ్ర-చిలకలూరి పేట: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడికి ప్రయత్నించటం అత్యంత హేయమైన, అహంకారపూరిత చర్య అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ విమర్శించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించి, డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి ప్రయత్నించటం రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాల్సి ఉంటుందన్నారు. సామాజిక న్యాయ దృక్పదం కలిగిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులతో కమిటీ ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అద్దంకి బాబుమాదిగ, ప్రత్తిపాటి కోటి మాదిగ, బిరుదు కిరణ్, దావల నాగేశ్వరరావు, అడపా రవి, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు గుర్తింపుతో బ్రెస్ట్ క్యాన్సర్‌ను నివారించవచ్చు: ప్రియాంక

విశాలాంధ్ర-తెనాలి : బ్రెస్ట్ క్యాన్సర్‌ను ముందస్తు గర్తింపుతో నివారించవచ్చని తెనాలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. ప్రపంచ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులచే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో రొమ్ముక్యాన్సర్ 40-50 సంవత్సరాల మధ్య ఎక్కువగా వస్తుందని, ముందస్తు సూచనలు గుర్తించకపోవడం వలన ఎక్కువగా మూడవ దశలోకి వెళ్లడం జరుగుతుందన్నారు. మూడవ దశలోనికి వెళ్ళిన తర్వాత ఆ అవయవాలను తొలగించడం జరుగుతుందని చెప్పారు. కనుక ప్రతి మహిళ బ్రెస్ట్‌లో ఏమైనా గడ్డలు కానీ, ఎలర్జీ కానీ ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి తక్కువ సమయంలో చికిత్స పొందినట్లయితే పూర్తిగా నివారించుకోవచ్చని అన్నారు. ఈ ర్యాలీలో ట్రైబల్ గిరిజన సంక్షేమ గురుకుల వసతి గృహ డ్రాయింగ్ టీచర్ ఏ.అరుణకుమారి, జి.అనిల్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, ఎస్‌హెచ్ఐ జి.రవికుమార్, సూపర్‌వైజర్స్ బండారు మల్లేశ్వరరావు, తిరువీధుల రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని షేక్ సమీరాకు అబ్దుల్ కలాం బెస్ట్ స్టూడెంట్ పురస్కారం

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలలో 10వ తరగతిలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని షేక్ సమీరాకు 'అబ్దుల్ కలాం బెస్ట్ స్టూడెంట్' అవార్డు లభించింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి, అబ్దుల్ కలాం సేవాసమితి 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వీవీఎన్ గార్డెన్స్‌లో సేవా సమితి వ్యవస్థాపకులు షేక్ పాషావలి ఆధ్వర్యంలో జరిగిన బెస్ట్ స్టూడెంట్ అవార్డుల ప్రధానోత్సవంలో విద్యార్థిని సమీరా మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంది.

ఈ సందర్భంగా చైర్మన్ మధార్ సాహెబ్ మాట్లాడుతూ విద్యార్థిని సమీరా స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించడం సంతోషకరమన్నారు. ఏకాగ్రతతో విద్యనభ్యసించినప్పుడే ఉత్తమ ఫలితం సాధ్యమవుతుందన్నారు. సమీరా పట్టుదలకు తల్లిదండ్రులు షేక్ జాన్ అబీదల కృషి తోడవడంతో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధ్యమైనట్టు తెలిపారు.

భవిష్యత్తులో విద్యార్థిని సమీరా ఉన్నత స్థాయికి చేరుకొని ఎన్నో పురస్కారాలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. సమీరా మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి తనకు బెస్ట్ స్టూడెంట్ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందని, అబ్దుల్ కలాం సేవా సమితి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్, సుశీల్ జాషువా, గురజాల మున్సిపల్ చైర్మన్ బడే జానీ, పది రూపాయల డాక్టర్ నూరి పర్వీన్, పాత్రికేయులు ప్రభు, రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ గాదే రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు బృంగా రమణ, నాగుర్ వలీ, వై.వెంకట్రామయ్య, హెచ్ఎం ఉషా రాణి, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర-దుర్గి : సమాజంలో విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని తహశీల్దార్ జి.కరుణ కుమార్ అన్నారు. శుక్రవారం దుర్గిలోని ఉపాధి హామీ మీటింగ్ హాల్‌లో కార్డ్స్ సంస్థ బాలబాట దుర్గి మండల ఏరియా కోఆర్డినేటర్ కుక్కమూడి ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన ఆర్ట్స్ సంస్థ బాలబాట డెవలప్‌మెంట్ ఆర్గనైజర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా విద్య కోసం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి దుర్గి మండల బాలబాట ఏసీఓ కుక్కమూడి ప్రమీల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దుర్గి మండల అభివృద్ధి అధికారి పి.సుగుణ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా విద్యకు సంబంధించి చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ విద్య ఉంటేనే ఎక్కడైనా రాణించగలమని అన్నారు. హౌసింగ్ ఏఈ సిహెచ్ ఎస్తేరు రాణి మాట్లాడుతూ డీఓలంతా విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆమె కోరారు. కార్డ్స్ సంస్థ బాల బాట డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ మాట్లా డుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా దళితుల విద్యాభివృద్ధి కోసం పనిచేస్తుందని, గ్రామాలలో డీఓల ద్వారా ఒకటి నుంచి 5వ తరగతి చదివే దళిత విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్యానందించటం, పల్లెల్లో పచ్చదనం పరిశుభ్రత, పెరటి తోటల పెంపకం, స్వయం సహాయక జీవన విధానం అను నాలుగు అంశాలపై పనిచేస్తుందని అన్నారు. నరసరావుపేట కార్డ్స్ సంస్థ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ డి.సుబ్బారావు, కార్డ్స్ సంస్థ బాలబాట(ఆర్‌సీఓ) రీజనల్ కోఆర్డినేటర్ పేరుపోగు ప్రసాద్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ టెక్నాలజీతో స్వయం ఉపాధి

ఏఎన్‌యూ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఎస్ చైతన్య కుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆధునిక సాంకేతిక నైపుణ్యం పెరిగిన నేటి సమాజంలో డిజిటల్ టెక్నాలజీతో స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోగలమని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. చైతన్య కుమారి తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జనచైతన్య వేదిక హాలులో జరిగిన "మహిళా నైపుణ్య అభివృద్ధి శిక్షణ" కార్యక్రమానికి మానవత సెక్రెటరీ కె.సతీష్ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ ఎమ్.ఎస్. చైతన్య కుమారి మాట్లాడుతూ టెక్నాలజీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి రంగంలో అద్భుతమైన అభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు. మహిళా సాధికారత విభాగం వైస్ చైర్మన్ పి. నాగ సుశీల మాట్లాడుతూ మనిషి శక్తి ఆత్మవిశ్వాసం విజయానికి నాంది అని అన్నారు. ఏపీ యూత్ సర్వీసెస్ మేనేజర్ బి. రాధిక మాట్లాడుతూ మహిళలు ఆర్డినరీ నుండి ఎక్స్ట్రాడినరీగా మారడానికి క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. ప్రముఖ బ్యూటీషన్ , ట్రైనర్ పి. స్వప్న పాల్గొన్న 60 మంది మహిళలకు బ్యూటీషన్ కోర్సులో భాగంగా శారీ డ్రాపింగ్ మరియు లేటెస్ట్ హెయిర్ స్టైల్స్ పై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. మహిళల చేత ప్రాక్టికల్‌గా చేయించి నేర్పించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలందరికీ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అతిధులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. డైరెక్టర్లు చావా లక్ష్మి సామ్రాజ్యం, ఉప్పల సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ డాఎం కల్పన, మహిళా విభాగం చైర్మన్ విమల కుమారి, జాయింట్ సెక్రెటరీ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మాధవ్, పావని, పింగళి భాగ్యలక్ష్మి, మేనేజర్ రాధాకృష్ణ, శివాజీ, చావా శివాజీ తదితరులు సమన్వయం చేశారు.

గవాయ్‌పై దాడికి నిరసన

విశాలాంధ్ర-రొంపిచర్ల : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడికి నిరసనగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రొంపిచర్లలో నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది. స్థానిక చెరువు కట్ట సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జ్ మక్కెన పుట్టయ్య మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కొందరు దుండగులు దాడి చేయడం దారుణమని అన్నారు. ఈ విధంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపైనే దాడి జరిగితే, ఇక సామాన్య ప్రజలు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ బి.నిర్మలకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ మండల కో-ఇన్‌ఛార్జ్ కొమ్ము ప్రకాష్, మండల నాయకులు పోలెపోగు రాములు, కొత్తపల్లి జయరావు, బుట్టి అచ్చయ్య, బందెల జేమ్స్ పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్‌లో 'మైన్' డైమండ్స్ ప్రదర్శన

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ప్రపంచంలోనే అతిపెద్ద జ్యువెలరీ సంస్థల్లో ఒకటైన గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ నందు అక్టోబర్ 22 వరకు జరిగే 'మైన్' డైమండ్స్ ప్రదర్శనను ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ కె.వి పవన్ కుమార్, మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ హేమజ మామిడాల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ శ్రేయోభిలాషులు, ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూంలోని వివిధ రకాల డైమండ్స్ ను తిలకించారు. అనంతరం డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ హేమజ మాట్లాడుతూ వినియోగదారుల శ్రేయస్సు కోసం గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందుబాటులోకి తెచ్చిన మైన్ డైమండ్స్ ప్రదర్శనను తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వినియోగదారుల మనసు గెలుచుకునే అనేక రకాల డైమండ్స్ ఈనెల 22వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని, ఈ నేపథ్యంలో జ్యూవలరీస్ ఇష్టపడే ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనను తిలకించి తమకు ఇష్టమైన ఆభరణాలు కొనుగోలు చేసి ఆనందంతో జీవించాలన్నారు. అన్ని బంగారు, రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 శాతం..వజ్రాల విలువపై 30 శాతం తగ్గింపును వినియోగదారులు పొందాలని, కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలు 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందటం వలన భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ధి పొందవచ్చు అపొందటం వలన భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ధి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ నదీర్, జితిన్, గుంటూరు మలబార్ గోల్డ్ శ్రేయోభిలాషి, వ్యాపారవేత్త పెద్ది రమణారావు, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్, మలబార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం : హరిబాబు

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి వారి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందిన అనంతరం వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ జిఎం ఎస్ గుప్త నాయకత్వంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమై భక్తుల కు సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫస్ట్ వార్డు స్కూల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని ఫస్ట్ వార్డ్ నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దీవస్ నవంబర్ నెల థీమ్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ వ్యక్తిగత - పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మల మూత్ర విసర్జన నివారణ, హ్యాండ్ వాష్, స్వచ్ దీపావళి, పర్యావరణ పరిరక్షణ, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, ఆహారంను వృధా చేయడంలో ఎదురుకొనే సవాళ్లు, మొదలగు వాటి గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్ సుంకర అనూష మాట్లాడుతూ మహిళలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో ఆరోగ్యానికి సంబంధించినవి గుండె జబ్బులు, రొమ్ము క్యాన్సర్ మరియు ఇతర స్త్రీ జననేంద్రియ క్యాన్సర్ల ముప్పు మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. నెలసరి సమస్యలు, నెలసరి సంబంధిత సమస్యలు, కడుపు నొప్పి, గర్భాశయ సమస్యలు, మరియు పరిశుభ్రత లోపించడం వంటివి సాధారణం కావున మహిళలు ఆరోగ్యకరమైన జీవితశైలి, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, మరియు అవసరమైన చికిత్స తీసుకోవడం ముఖ్యం అని మరియు ఇతర సమస్య ల పై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. హెడ్ మాస్టర్ శైలజ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.